లక్ష్మి ఇల్లు తొందరగా కట్టుకో..

## గృహప్రవేశానికి వస్తాను

కుభీర్ మండలం అంతర్నీ గ్రామానికి చెందిన జాదవ్ లక్ష్మితో వీడియో కాన్ఫరెన్సులో మంత్రి పొంగులేటి



12


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

మంగళవారం | 27 మే 2025 | 12 పేజీలు


# సాగుకు సిద్ధం



8



■ ప్రభాత సమాచారం, ఆదిలాబాద్ ప్రతినిధి

యాసంగి ముగిసి వానాకాలం పంటల సీజన్ ప్రారంభం అవుతున్నది. ఈ నేపథ్యంలో జిల్లాలో ఎంత విస్తీర్ణంలో ఏయే రకాల పంటలను సాగు చేయనున్నారు.. ఆ పంటలకు ఎంత ఎరువులు అవసరం కానున్నాయి.. విత్తనాలు ఎన్ని కావాలి.. అనే విషయమై జిల్లా వ్యవసాయ శాఖాధికారులు సాగు ప్రణాళికను సిద్ధం చేశారు. మరో వైపు వానాకాలం పంటల సాగుకు రైతాంగం సన్నద్ధమవుతోంది. దుక్కులు దున్ని చేలను చదును చేసే పనుల్లో బిజీగా మారారు. మరోవైపు భూసారం పెంచేందుకు అందుబాటులో ఉన్నవారు సేంద్రియ ఎరువులతో పాటు చెరువు మట్టిని పొలాల్లో వేస్తున్నారు. జిల్లాలో యాసంగితో పోల్చితే వానాకాలంలోనే పంటల సాగు అధికంగా ఉంటుంది. కేవలం వర్షాధారంగానే 70 శాతం వరకు సాగవుతుంటుంది. పత్తి తరువాత సోయా, కందులు సాగు చేస్తారు. గత వానాకాలంలో 5లక్షల 79వేల 124 ఎకరాల్లో పంటలు సాగు కాగా, ఈ ఏడాది 5లక్షల 85వేల 350 ఎకరాల్లో సాగు కానున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు.

- వానాకాలం పంటల సాగు ప్రణాళిక ఖరారు
- కోసం దుక్కులు సిద్ధం చేసుకుంటున్న రైతులు
- గత ఏడాది కంటే ఈయేడు పెరగనున్న విస్తీర్ణం
- అందుబాటులో ఎరువులు, విత్తనాలు..
- అంచనాకు మించి విత్తనాలు.. ఎరువులు
- ప్రణాళిక రెడీ చేసిన వ్యవసాయ శాఖ
- జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టేందుకు ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాల ఏర్పాటు

6లో



## ప్రభుత్వాన్ని బద్నాం చేసే కుట్ర

- అటవీ అధికారులు తమ ప్రవర్తన మార్చుకోవాలి
- పోడు పేరుతో రైతులను భయపెడుతున్నారు..
- ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులను అడ్డుకుంటున్న అటవీ శాఖ అధికారులు
- టైగర్ జోన్‌లో చెక్‌పోస్టులను ఎత్తివేయాలి
- అటవీశాఖ మంత్రి ఆదేశాలను పట్టించుకోని అధికారులు
- తీరు మారకుంటే తిరుగుబాటు తప్పదు
- విలేకరుల సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ప్రభుత్వం గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం చేపడుతున్న అభివృద్ధిని అడ్డుకోవడమే కాకుండా పోడు భూముల పేరుతో భయబ్రాంతులకు గురి చేస్తున్న అటవీ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలోని గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల కోసం ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి పనులు చేపడుతుందని వాటిని అడ్డుకొని అటవీ అధికారులు ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారన్నారు.

8లో

## జల సమాధి..

- బాసర గోదావరి నదిలో మునిగి ఇద్దరు మృతి
- అందరూ చూస్తుండగానే జల సమాధి
- మహారాష్ట్రలోని పర్బని జిల్లా టాక్లి గ్రామానికి చెందిన

చెందిన బాలుడు, నిజామాబాద్ జిల్లా చెందిన మరో వ్యక్తి..



### అటవీ అధికారులపై అట్రాసిటీ

## కేసు నమోదు చేయండి

వేమనపల్లి మండలం చామనపల్లికి చెందిన ఎస్సీ, ఎస్టీ రైతులపై అక్రమ కేసులు పెట్టిన అటవీ అధికారులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ పోలీస్ ఉన్నతాధికారులకు ఆదేశించారు.



వివరాలు 12లో

### కుమ్రంభీం జిల్లా సరిహద్దులో

## ఏనుగుల సంచారం

- అప్రమత్తమైన జిల్లా అటవీశాఖ అధికారులు
- గతేడాది ఏనుగు దాడిలో ఇద్దరు మృతి
- సరిహద్దులో 25 ఏనుగుల గుంపు సంచారం
- భయాందోళనలో సమీప గ్రామాల ప్రజలు

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సరిహద్దుల్లో ఏనుగుల సంచారంతో జిల్లా అటవీశాఖ అప్రమత్తమైంది. గతేడాది ఏప్రిల్‌లో చింతలమానేపల్లి మండలం బూరెపల్లి, పెంచికల్‌పేట్ మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులను మహారాష్ట్ర అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఏనుగు చంపిన విషయం తెలిసిందే. మురుంగావ్ అటవీ ప్రాంతంలో 25కుపైగా ఏనుగులు ఉన్న గుంపు తిరుగుతూ ఉంటుంది. తాజాగా అదే గుంపునకు చెందిన ఏనుగులు గడ్చిరోలి జిల్లా కేంద్రంలోకి ప్రవేశించాయి.



# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**అధికారులు సమన్వంతో అర్జీలను పరిష్కరించాలి - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, మే 26 (ప్రభాత సమాచారం)**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నెన్నెల మండలం నర్వాయిపేట గ్రామానికి చెందిన జాడిశంకర్ మండలంలోని మెట్‌పల్లి శివారులో తనకు గల పట్టా భూమి వేరొకరి పేరిట చూపుతోందని, సవరించి తన పేరిట మార్పు చేసి పట్టా పాసు పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామానికి చెందిన బోయిన రవీందర్, నెన్నెల మండలం మెట్‌పల్లి గ్రామానికి చెందిన దుగుట రాజేశ్వరి తమ ప్రాంతంలో మీ-సేవ కేంద్రం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మీ-సేవా కేంద్రం ఏర్పాటు చేసేందుకు అనుమతి మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం ఇంధన పల్లి గ్రామానికి చెందిన లసెట్టి గంగవ్వ గ్రామ శివారులో తనకు గల భూమికి సంబంధించి హద్దులు నిర్ధారించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం ధర్మారావుపేట గ్రామపంచాయతీ నాయక్ గూడెంకు చెందిన మంగ శారద తనకు గ్రామ శివారులో ఉన్న భూమి రాళ్లవాగు ఎడమ కాలువలో పోయిందని, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం కొండపేట గ్రామానికి చెందిన అలం మహేందర్ తనకు ఇందిర సౌర గిరి జల వికాసం పథకం క్రింద బోరు, మోటార్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా వాణి కార్యక్రమంలో 32 దరఖాస్తులు వచ్చాయని, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి జిల్లా అధికారులు కచ్చితంగా హాజరు కావాలని ఆదేశించారు. శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, అర్జీలు పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# నైపుణ్య శిక్షణ తరగతులు

**లక్షెట్టిపేట, మే 26 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సొసైటీ పరిధిలోని గురుకుల విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి రంగాలకు సంబంధించి నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయం ప్రిన్సిపల్ కె.రమాకళ్యాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పది, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు, ప్రస్తుతం ఫైనల్ ఇయర్ చదువుతున్న గురుకుల విద్యార్థులకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. ఉన్నతి ఫౌండేషన్ సహకారంతో స్పోకెన్ ఇంగ్లిష్, లైఫ్ స్కిల్స్, జీవన నైపుణ్యాలు, హెచ్, ఆర్ సంబంధిత విషయాల్లో స్కిల్స్, ఇంటర్వ్యూ అంశాలపై శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. జూన్ మూడో వారం నుంచి నైపుణ్య శిక్షణ ప్రారంభమవుతుందని ఈ అవకాశాన్ని వినియోగించుకొని శిక్షణ పొందాలని సూచించారు.



# మలబార్ తోటలతో అధిక లాభాలు



**కడెం, మే 26 (ప్రభాత సమాచారం)**

రైతులకు అదనపు ఆదాయంగా మలబార్ తోటలు పెంచి సెరికల్చర్ పంటలు పండించి అదనపు ఆదాయం పొందాలని సెరికల్చర్ శాఖ అధికారి రాములు సూచించారు. కడెం మండలం నచ్చన్‌ఎల్లాపూర్ గ్రామంలో సోమవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. దీనికోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీపై షెడ్, పట్టుపురుగులు, పురుగు మందులు, బేషన్ రీలింగ్, ప్రైవేట్ చాక్ రీలింగ్ మిషన్లను అందిస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**నిర్మల్ జిల్లా విద్యాశాఖాధికారి రామారావు**



**కుభీర్, మే 26 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని డీఈవో రామారావు అన్నారు. సోమవారం మండలంలోని పల్సి, మలేగాం పాఠశాలలను సందర్శించారు. పల్సి పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలను వివరించారు. ఇటీవల పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థుల ఇంటికి వెళ్లి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా డీఈవో రామారావు మాట్లాడుతూ.. ఈనెల 6 నుండి నిర్వహించనున్న బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులను సమన్వయం చేస్తూ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. స్కూల్ ప్రారంభం రోజునే బుక్స్, యూనిఫామ్స్ అందేలా చూడాలని టీచర్స్ సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రుల విన్నపం మేరకు ఇంగ్లీష్ మీడియం ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా హైస్కూల్ హెచ్‌ఎం సురేష్, నాయకులు హన్మండ్లు సిఆర్పి గంగాధర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# అడవి పంది దాడిలో గిరిజనుడి మృతి

**లక్ష్మణ్ మృత దేహాన్ని పరిశీలించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు**

**ఉట్నూర్, మే 26 (ప్రభాత సమాచారం)**

మండలంలో రాజుల మడుగు గ్రామానికి చెందిన లక్ష్మణ్ (35) ఆదివారం రాత్రి అడవి పంది దాడిలో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాజుల మడుగుకు చెందిన కొడప లక్ష్మణ్, భార్యతో కలిసి ఆదివారం వారసంత కావడంతో ఉట్నూర్‌కు వచ్చాడు. బజార్ అనంతరం మృతుడు, భార్యతో కలిసి ఇంటికి తిరుగు ముఖం పట్టారు. గ్రామానికి వెళ్లే సమయంలో అడవి ప్రాంతం కావడంతో మృతుడు బహిర్భూమికి వెళ్ళాడు. ఆ సమయంలో మృతునిపై అడవి పంది దాడి చేసింది. తీవ్రంగా గాయపడ్డ మృతుడిని ఆస్పత్రికి తరలించే విషయంలో అంబులెన్స్ సమాచారం ఇవ్వడంతో రోడ్డు సరిగ్గా లేకపోవడంతో అంబులెన్స్ రాలేదు. గ్రామానికి వెళ్లి అక్కడి నుంచి ఎడ్లబండిపై ఆస్పత్రికి తరలించేలోపే మృతి చెందాడు. గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం ఉంటే మృతుడు బతికే ఆస్కారం ఉండేదని గ్రామస్థులు, కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అడవి పంది దాడిలో మృతి చెందిన కొడప లక్ష్మణ్ మృతదేహాన్ని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సోమవారం ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళి పరిశీలించారు. తక్షణమే పోస్టుమార్టం నిర్వహించాలని డాక్టర్లను ఆదేశించారు. అంబులెన్స్ ద్వారా స్వగ్రామానికి మృత దేహాన్ని తరలించి, అంత్యక్రియలకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అడవి పంది దాడిలో కొడప లక్ష్మణ్ మృతి చెందటం బాధాకరమన్నారు. ఆదివాసులు అడవినే నమ్ముకొని తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారని, అడవిని, అందులో ఉన్న సంపదను కాపాడేది ఆదివాసులేనని పేర్కొన్నారు. కొన్ని ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని ఎన్నో గ్రామాలున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనులు చేస్తుంటే, ఆ అభివృద్ధి పనులను అటవీ అధికారులు అడ్డుకుంటున్నారన్నారు. రోడ్డు సౌకర్యం లేని కారణంగా లక్ష్మణ్‌మృతి చెందారని, దీనికి అటవీ అధికారులే కారణమన్నారు. లక్ష్మణ్ మృతి బాధాకరమని, మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులున్నారు.



# రైతుల ఖాతాలలో 218 కోట్ల రూపాయల జమ

**మంచిర్యాల అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**

**మంచిర్యాల, మే 26 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 345 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 320 కేంద్రాలు ద్వారా 22 వేల 20 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 57 వేల 710 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 218 కోట్ల 13 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసిన 131 కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయలు అదనపు బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి రోజు 1 వేయి 500 మంది సిబ్బంది, హమాలీలు యజ్ఞంలా పని చేస్తున్నారని, నిత్యం 4 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 358 లారీల ద్వారా 6 వేల నుండి 8 వేల టన్నుల ధాన్యంను కరీంనగర్ లోని 68 మిల్లులకు, పెద్దపల్లిలోని 110 మిల్లులకు, జిల్లాలోని 20 మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు దాదాపు 5 కోట్ల రూపాయల నుండి 8 కోట్ల రూపాయలు సంబంధిత రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు ఆటోమెటిక్ యంత్రంతో శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాల వద్దకు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకురావాలని, అకాల వర్షాల సమయంలో కేంద్రాలలో అందుబాటులో ఉన్న టార్పాలిన్లను వినియోగించుకోవాలని తెలిపారు. ధాన్యం కొలతలు పరీక్షించి గ్రేడ్ ఎ, సాధారణ రకాలను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఓ.ఆర్.ఎస్., గోనె సంచులు, టార్పాలిన్లు ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని, రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు.



# ప్రజావాణి ఫిర్యాదులను.. వెంటనే పరిష్కరించాలి



### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, మే 26 (ప్రభాత సమాచారం)**

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ వెంటనే పరిష్కరించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజలను నుంచి కలెక్టర్ ఫిర్యాదులను అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి జిల్లా అధికారులు కచ్చితంగా హాజరు కావాలని ఆదేశించారు. శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, అర్జీలు పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. రైతు రుణమాఫీ, భూ సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, వైద్యం, విద్య తదితర అంశాలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిష్కారం వచ్చిన ప్రతి దరఖాస్తుపై వివరాలు రిమార్కుల విభాగంలో నమోదు చేసి, దరఖాస్తుదారులకు సమాచారం అందించాలన్నారు. అలాగే రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన దరఖాస్తులను త్వరగా పరిశీలించాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తరచూ తనిఖీ చేయాలని, వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగంగా కొనసాగించాలని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై వైద్య శాఖ ప్రజలకు విస్తృత అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





### చెరువు మరమత్తుల పనులకు

## భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**ఉట్నూర్, మే 26 (ప్రభాత సమాచారం)**

మండలంలోని బిర్సాయిపేట గ్రామంలో 18 లక్షలు, దంతనపల్లి గ్రామంలో 25 లక్షలతో రూపాయల వ్యయంతో చెరువుల మరమత్తుల పనులకు ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు.రైతులు సాగు చేస్తున్న పంట పొలాలకు సాగు నీరు అందించేందుకు చెరువుల ఎంతో ఉపయోగపడతాయన్నారు. రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు పాల్గొన్నారు.

## పశువులను రోడ్డుపై వదలొద్దు

**జన్నారం, మే 26 (ప్రభాత సమాచారం)**

జన్నారం పట్టణంలోని ప్రధాన రహదారిపై తిరుగుతున్న పశువులను బంజరు దొడ్డికి తరలించామని స్థానిక ఎస్సై రాజ వర్ధన్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై పశువులు సంచరిస్తుండడంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. దీంతో పశువులను బంజరు దొడ్డికి తరలించామని తెలిపారు. పశువుల యజమానులు గ్రామ పంచాయతీలో పేర్లను నమోదు చేసుకుని వాటిని తీసుకువెళ్లాలన్నారు.

### అటవీ అధికారుల నుంచి

# పోడు రైతులకు రక్షణ కల్పించాలి

### ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను కోరిన ఇటిక్యాల రైతులు

**ఉట్నూర్, మే 26 (ప్రభాత సమాచారం)**

పెంబి మండలంలోని ఇటిక్యాల గ్రామంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలు సాగు చేస్తున్న పోడు భూములను ఫారెస్ట్ అధికారులు లాక్కొనీ మా పొట్టకొట్టడానికి చూస్తున్నారని ఇటిక్యాల గ్రామ రైతులు ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ను కలసి తమ బాధలను చెప్పుకున్నారు. ఫారెస్ట్ అధికారులు నుండి రక్షణ కల్పించాలని కోరారు. గిరిజనులతో పాటు దశాబ్దాలు సాగు చేస్తున్న భూములకు ఎన్నడూ లేని విధంగా ఆంక్షలు విధించారన్నారు. రైతులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేను కలసి వినతి పత్రం అందజేసీ కోరారు.



ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యలను అటవీ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# 'ప్రజావాణి' వినతుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి



**ఆదిలాబాద్, మే 26 (ప్రభాత సమాచారం)**

ప్రజలు అందించే వినతుల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి ఫిర్యాదుల విభాగంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల వినతులను స్వీకరించి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. కలెక్టర్మాట్లాడుతూ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. ప్రజావాణిలో 128 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయం, విద్యుత్, పెన్షన్, తదితర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కలెక్టర్‌కు ఉద్యమకారులు వినతిపత్రాన్ని అందించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో చాకటి కిరణ్, సామ నాగరెడ్డి, ఎల్టీ సురేందర్ రెడ్డి, సయ్యద్ సుజాత్ అలీ ఉన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీవో వినోద్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి పేదలకు వరం

### సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

**ఉట్నూర్, మే 26 (ప్రభాత సమాచారం)**

కడెం మండలంలోని ఉడుంపూర్ గ్రామానికి చెందిన పూదరి లక్ష్మీ కుటుంబ సభ్యులకు 19వేల రూపాయల విలువ గల సీఎం సహాయనిధి చెక్కును ఉట్నూర్ లోని తన క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. సీఎం సహాయనిధి పథకం వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.ఆపద సమయంలో సంజీవినీలా పని చేస్తోందని అన్నారు. పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆయన తెలిపారు.

## అభినయను అభినందించిన కలెక్టర్

**నిర్మల్, మే 26 (ప్రభాత సమాచారం)**

జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థిని పి.అభినయను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి అభినందించారు. ఈ నెల 24 నుంచి 26 వరకు మంచిర్యాల ఎఫ్ఏసి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జూనియర్, సబ్ జూనియర్ యూత్ బాక్సింగ్ పోటీల్లో నిర్మల్ జిల్లాకు చెందిన ఏడుగురు బాక్సర్లు పాల్గొన్నారు. ఇందులో పి. అభినయ (54-57 వెయిట్ కేటగిరీ), ఎ. కీర్తన (46-48 కేటగిరీ), శ్రావణి (64-67 కేటగిరీ) బంగారు పతకాలు, సిహెచ్. నక్షత్ర (80ం వెయిట్ కేటగిరీ) కాంస్య పతకం సాధించారు. పతకాలు గెలుచుకున్న అభినయ, కీర్తన జూన్ 4 నుంచి 7 వరకు గోవా రాష్ట్రం మపుసలో జరగనున్న జాతీయ స్థాయి జూనియర్ అండర్-17 బాలికల బాక్సింగ్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు గర్వకారణంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



# మానవ హక్కుల కమిటీ సభ్యులు ప్రజల కోసం పని చేయాలి

**ఆసిఫాబాద్, మే 26 (ప్రభాత సమాచారం)**

మానవ హక్కుల కమిటీ సభ్యులు ప్రజా సమస్యల కోసం పనిచేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కమిటీ చైర్మన్ రాథోడ్ రమేష్ అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలన్నారు. మానవ హక్కులకు భంగం వాటిల్లే చర్యలు ఎక్కడ జరిగిన వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం సంస్థ యొక్క విధి విధానాలు లక్ష్యాలను సభ్యులకు వివరించారు. ఈ సమావేశంలో జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మహిపాల్, ఈసీ మెంబర్ రామచంద్రరావు, రాష్ట్ర కో-కన్వీనర్ ప్రవీణ్ రెడ్డి, జిల్లా వైస్ చైర్మన్ నైతం మోహన్, రాథోడ్ గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి నైతం భానుచందర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ చౌరే మహేష్, జిల్లా కమిటీ సభ్యులు మండల సభ్యులు పాల్గొన్నారు.





# వాంకిడిలో కిడ్స్ జోన్

### ప్రారంభించిన ఏఎస్పీ చిత్తరంజన్

**వాంకిడి, మే 26 (ప్రభాత సమాచారం)**

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి పోలీస్ స్టేషన్ క్వార్టర్స్ కిడ్స్ జోన్‌ను ఆసిఫాబాద్ డివిజన్ ఏఎస్పీ చిత్తరంజన్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యం నుంచే ఆట పాటలు, వ్యాయామంతో జీవితాన్ని ఆరోగ్యకరంగా ఆనందంగా, ఆహ్లాదకరం ఉంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ క్వార్టర్స్‌లో నివసించే చిన్నారులు, బయటి విద్యార్థులు ఈ కిడ్స్ జోన్ ను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఆటలు ఆడుతూ,వ్యాయామం చేస్తూ, ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలన్నారు. పోలీస్ స్టేషన్ లో పిల్లల కోసం కిడ్స్ జోన్ ను ఏర్పాటు చేయ డం అభినందనీయమన్నారు. వాంకిడి సీఐ సత్యనారాయణ, ఎస్సై ప్రశాంత్ కెరమెరి ఎస్సై మధుకర్, వాంకిడి ఏఎస్సై పోశెట్టి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**నేరడిగొండ, మే 26 (ప్రభాత సమాచారం)**

మండలం కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ సోమవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. నియోజకవర్గంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు రూ. 2.50లక్షలు చెక్కులు అందించారు. ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన నిధులను లబ్ధిదారులు ఈ నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్యానికి అవసరమయ్యే ఆర్థిక సహాయం కోసం పేద ప్రజలు తనను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, నాయకులు శ్రీధర్ రెడ్డి, స్వామి,పెంటన్న, రోహిదాస్, రాటోడ్ ప్రవీణ్,మహేందర్, రఫీ, భూషణ్, అనిల్ పాల్గొన్నారు.

# ఆకలికేకలు సభ పోస్టర్ల ఆవిష్కరణ

**ఇచ్చోడ, మే 26 (ప్రభాత సమాచారం)**

ఎన్నికల్లో మోసపూరిత హామీలతో ఆటో డ్రైవర్లను కాంగ్రెస్ మోసం చేసిందని జాదవ్ అనిల్ విమర్శించారు. ఈనెల 27న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో జరుగనున్న ఆటో ఆకలికేకలు మహా సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టం తప్ప పూట గడవని ఆటో డ్రైవర్లు నేడు తగిన సంపాదన లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ఆటో డ్రైవర్లకు గిరాకీలు లేక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆటో డ్రైవర్లను ఆదుకుంటామని ప్రభుత్వం హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. ఆటో కార్మికుల సమస్యలను పరిష్కారిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# బాసర ట్రిపుల్ ఐటీ పిలుస్తోంది

### 28న నోటిఫికేషన్ విడుదల
### అదే రోజు జాబితాతో పాటు వివరాలు వెల్లడి
### అధికారికంగా ప్రకటించిన కళాశాల అధికారులు

**ముథోల్, మే 26 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో నాలుగు ట్రిపుల్ ఐటీ కళాశాలలు ఉండగా ఆంధ్రప్రదేశ్‌లో నూజివీడు ఈడుపులపాయ తెలంగాణ రాష్ట్రంలోని నిర్మల్ జిల్లా బాసరలో ఏకైక ట్రిపుల్ ఐటీతో పాటు హైదరాబాద్ నగరంలో ప్రధాన కార్యాలయంతో పాటు కళాశాల ఉండగా 2008లో దివంగత మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించాక పేద నిరుపేదల కోసం ఆంగ్ల మధ్యమంలో ఇంజనీరింగ్ చదువుకోటానికి ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి మంచి సద్వినియోగం చేసుకోవడానికి ట్రిపుల్ ఐటీ కళాశాలను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో





2025-26 సంవత్సరానికి గాను పదవ తరగతి పరీక్ష ఫలితాలు విడుదలై చాలా రోజులు కాగా బాసర ట్రిపుల్ ఐటీ నోటిఫికేషన్ కోసం కోటి ఆశలతో తల్లి దండ్రులతో పాటు విద్యార్థులు నోటిఫికేషన్ జాబితా విడుదల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులు ఈనెల 28న అధికారికంగా జాబితా విడుదల చేయనున్నట్లు కళాశాల అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. బాసర ట్రిపుల్ ఐటీలో ఆరు సంవత్సరాల సమీకృత బిటెక్ ఇంజనీరింగ్ విద్యను అభ్యసించి విద్యార్థులకు ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల తేదీని ఖరారు చేసింది.

రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జి టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ), బాసర 025-26 విద్యాసంవత్సరానికి గాను 6 ఏళ్ల ఇంటిగ్రేటెడ్ బి.టెక్ ఇంజనీరింగ్ కోర్సులను చదువుకొని విద్యార్థుల కోసం ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను 28.05.2025న విడుదల చేయనున్నది. ప్రవేశాల షెడ్యూల్ త్వరలో విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో పొందుపరచబడుతుందన్నారు. సమాచారం కోసం విశ్వవిద్యాలయ అధికారిక వెబ్‌సైట్‌ను www.rgukt.ac.in సందర్శించాలని, విశ్వవిద్యాలయం అధికారులు పేర్కొన్నారు. 28న జాబితా విడుదలైన తర్వాత మొదటి రెండవ మూడవ నాలుగవ కౌన్సిలింగ్ తేదీలతో పాటు వికలాంగులు ఎన్నారై సిబిఎస్ సిలబస్ తో పాటు ఇతర రాష్ట్రాలు, విదేశాల్లో చదువుకున్న వారి ప్రక్రియపైన పూర్తి సమాచారం అందిస్తామని బాసర ట్రిపుల్ ఐటీ కళాశాల వైస్ ఛాన్సలర్ గోవర్ధన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రతి ఒక్క ఫిర్యాదును పరిష్కరించాలి



**ఆదిలాబాద్, మే 26 (ప్రభాత సమాచారం)**

పోలీస్ స్టేషన్‌కు వచ్చే, పోలీస్ స్టేషన్‌కు కేటాయించిన ప్రతి ఒక్క ఫిర్యాదును కచ్చితంగా పరిష్కరించే దిశగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను జిల్లా ఎస్పీకి వివరించారు. సమస్యలను విన్న జిల్లా ఎస్పీ త్వరితగతిన పూర్తి చేసి పరిష్కరించాలని ఫోన్ ద్వారా సిబ్బందికి ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 40 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు. మోసం జరిగిన వెంటనే సరైన దర్యాప్తును పూర్తి చేసి సంబంధిత వారిపై కేసులను నమోదు చేయాలని సూచించారు. బాధితుల సమస్యలను పరిష్కరించినప్పుడే జిల్లా పోలీసుల పట్ల గౌరవం, నమ్మకం మరింత పెరుగుతుందని తెలిపారు. ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి సమస్యలు చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. అధికారుల దృష్టికి వచ్చిన ప్రజల సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల కూడా సమాన రీతిలో వ్యవహరిస్తూ బాధ్యతాయు తంగా ప్రవర్తించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ నాయకులు

**ఇంద్రవెల్లి, మే 26 (ప్రభాత సమాచారం)**

ఇంద్రవెల్లి మండలంలోని బీజేపీ నాయకుడు పెందోర్ జైతుతో పాటు పలువురు నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
### చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్‌తో కలిసి వివిధ శాఖల
### అధికారులతో సమీక్షా సమావేశం





**మంచిర్యాల, మే 26 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో గల సింగరేణి థర్మల్ విద్యుత్ ప్లాంట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్‌లతో కలిసి హాజరై వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో చెన్నూర్ నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా ప్రయోజనక కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గంలో చేపట్టిన పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రజలకు తాగునీటికి ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, మిషన్ భగీరథ, అమృత్ 2.0 పథకాల ద్వారా శుద్ధమైన తాగునీటిని సరఫరా చేయాలని తెలిపారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో అంతర్గత రహదారులు, మురుగు కాలువలలో చెత్త చెదారం లేకుండా పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని, ప్రతి రోజు తడి చెత్త, పొడి చెత్తలను ఇంటింటి నుండి సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని తెలిపారు. ఆస్తి పన్ను వసూలు ప్రక్రియను 100 శాతం పూర్తి చేసేలా చూడాలని తెలిపారు. కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా శాఖ అధికారులు పర్యవేక్షించాలని, విద్యుత్ సమస్యలపై వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలం సమీపిస్తున్నందున వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలని, పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా సంబంధిత కాంట్రాక్టర్లు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాఆరోగ్య, పంచాయతీరాజ్ శాఖల ఇంజనీరింగ్ విభాగం అధికారులు తమకు కేటాయించిన అభివృద్ధి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి జి.సత్యం, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి యాదయ్య, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా॥హరీష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై చర్చకు సిద్ధం : మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు

**మంచిర్యాల, మే 26 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు తాను సిద్ధమని, సమయం, స్థలం చెప్పాలని ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్ రావుకు మాజీ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్ రావు సవాల్ విసిరారు. సోమవారం మంచిర్యాలలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధితోపాటు, అవినీతి అక్రమాలు, రౌడీయిజం, అక్రమ కేసుల, పైనా చర్చించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అవినీతి, అబద్ధాలు అంటేనే ఎమ్మెల్యే పీఎస్ఆర్ అని ఆరోపించారు. మంచిర్యాల అంతర్గాం వంతెన విషయంలో ఎమ్మెల్యే రోజుకో రకంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. వైకుంఠధామం నిర్మాణానికి నాలుగున్నర కోట్లు మంజూరు కాగా రూ.12 కోట్లతో నిర్మిస్తామని మాయమాటలు చెపుబున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ భవనాలను కూలుస్తు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. 20 ఏళ్లలో తాను ఎమ్మెల్యేగా నియోజకవర్గాన్ని ఎంతో



అభివృద్ధి చేశానని అందుకు సంబంధించిన వివరాలను దివాకర్‌రావు వెల్లడించారు.



## కార్మికులకు అండగా ఉంటాం

**శ్రీరాంపూర్, మే 26 (ప్రభాత సమాచారం)**

సింగరేణి కార్మికులకు ఎల్లవేళలా అండగా ఉండాలని ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన శ్రీరాంపూర్‌లో మాట్లాడుతూ కార్మికులకు ఏ సమస్య వచ్చినా యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. కార్మికుల చిరకాల వాంఛ సొంతింటి పథకం అమలు కోసం కృషి చేస్తున్నామన్నారు. అలవెన్సుపై ఆదాయపన్ను, రియంబర్స్మెంట్, 25లక్షల వడ్డీ లేని రుణం తదితరు అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు.

## రిజర్వేషన్లు అమలు తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి



**జన్నారం, మే 26 (ప్రభాత సమాచారం)**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంఘం నాయకులు కోరారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ రామ్మోహన్‌కు వినతిపత్రం అందజేశారు.కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు విద్య ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. కార్యక్రమంలో అశోక్, చంద్రయ్య, లక్ష్మణ్, పురుషోత్తం, రాజన్న పాల్గొన్నారు.

## కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

**నిర్మల్, మే 26 (ప్రభాత సమాచారం)**

భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరుతూ భవన నిర్మాణ కార్మికుల సంఘం సీఐటీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు, శిక్షణ సర్టిఫికేట్, 1800/- వేతనం ఇప్పించడం, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, కడెం మండలంలో తాపీమేస్త్రిగా పనిచేసే కార్మికులకు ఆరు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారని, ప్రతి రోజు 300/-రూపాయల దినసరి కూలితో పాటు శిక్షణ పూర్తయిన తరువాత సర్టిఫికేట్ ఇస్తామని చెప్పారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో మొదటి ప్రాధాన్యత ఇస్తామన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కోటయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, గంగాధర్ వెంకటేష్, ఎల్లయ్య, అజీమ్ పాల్గొన్నారు.



## 'అల్లోలను విమర్శించే నైతిక హక్కు లేదు'



**నిర్మల్, మే 26 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని విమర్శించే నైతికత బీఆర్ఎస్ పార్టీ నేతలకు లేదని కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ నారాయణ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన వ్యక్తి ఇంద్రకరణ్ రెడ్డి అని, ఆయన అనుభవంత వయస్సు లేని వారు కూడా ఆయనను విమర్శించడం హాస్యస్పదమన్నారు. ఇంద్రకరణ్ రెడ్డి ఏ పదవిలో ఉన్న ప్రజల కోసం కష్టపడి పనిచేస్తారని ఉమ్మడి జిల్లా అభివృద్ధికి ఆయన చేసిన సేవలు ప్రజలు మర్చిపోరని కానీ బీఆర్ఎస్ నేతలు తమ నాయకులపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు తమ దోరణి మార్చుకోవాలని హితవు పలికారు. లేని పక్షంలో మరోసారి ప్రజలు బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.

# అర్జీలు సత్వరం పరిష్కరించాలి

### ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా



**ఉట్నూర్, మే 26 (ప్రభాత సమాచారం)**

గిరిజనుల అర్జీలు సత్వరం పరిష్కరించాలని ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా పేర్కొన్నారు. ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో తమ సమస్యలు పరిష్కరించాలని వివిధ ప్రాంతాల ప్రజల నుంచి అర్జీలను పీవో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ మొత్తం 119దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. ఉట్నూర్ మండలం శ్యాంపూర్ గ్రామానికి బోర్వెల్ సౌకర్యం కల్పించాలని మనోహర్ దరఖాస్తు అందించాడు. తలమడుగు మండలం రేకుల గూడ గ్రామానికి రోడ్లతోపాటు ఇళ్ల సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు విన్నవించారు. ఆదిలాబాద్ మండలం అంకోలి గ్రామానికి చెందిన రాజ్‌కుమార్ తనకు ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని వేడుకున్నాడు. కడెం మండలం ఉడుంపూర్ గ్రామానికి చెందిన మాణిక్‌రావు విద్యుత్ కనెక్షన్ ఇప్పించాలని కోరాడు. ఆయా అర్జీలను శాఖల అధికారులు పరిశీలించి న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీవో పీవీటీజీ మెస్రం మనోహర్, ఏవో దామోదరస్వామి, మేనేజర్ శ్యామల, డీపీవో ప్రవీణ్, జేడీఎం నాగభూషణం, అధికారులు పాల్గొన్నారు.



## అథ్లెటిక్స్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

**చెన్నూర్, మే 26 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాలలో జరిగిన 11వ తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్‌లో చెన్నూరు శర్వాణి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఓరల్ ఛాంపియన్ చిప్ సాధించారని కరస్పాండెంట్ మేడ శ్రవణ్ రెడ్డి తెలిపారు.300 మీటర్ల పరుగు పందెంలో శశాంక్ మొదటి స్థానం, లాంగ్‌జంప్‌లో 2వ స్థానం, 60 మీటర్ల పరుగు పందెంలో పి.హరికృష్ణ మొదటి స్థానం, లాంగ్‌జంప్‌లో మొదటి స్థానం సాధించారని వెల్లడించారు. 300 మీటర్ల పరుగు పందెంలో అశ్విని మొదటి స్థానం, 60 మీటర్ల పరువు పందెంలో మొదటి స్థానం, లాంగ్ జంప్ లో మనీషా మొదటి స్థానం, 300 మీటర్ల పరుగు పందెంలో రెండవ స్థానం, 60 మీటర్ల పరుగు పందెంలో రెండవ స్థానం సాధించిందని వివరించారు. అశ్వంత్ జావీలైన్ త్రో 10 సంవత్సరాల విభాగంలో మొదటి స్థానం, జావీలైన్ త్రో 13 సంవత్సరాల విభాగంలో ఎన్.రాంచరణ్ మొదటి స్థానం సాధించారన్నారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు.

## అసైన్డ్ భూమిని కబ్జా నుంచి కాపాడాలి

**ఖానాపూర్, మే 26 (ప్రభాత సమాచారం)**

మండలంలోని గోసంపల్లెలో అన్యాక్రాంతమవుతున్న అసైన్డ్ భూమిని కబ్జా నుంచి కాపాడి ఇళ్లు లేని పేదలకు పంపిణీ చేయాలని కోరుతూ సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్. విలాస్, సహాయ కార్యదర్శి ఎల్ఆర్ ఉపాలి సోమవారం తహసీల్దార్ సుజాతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోసంపల్లె గ్రామాన్ని ఆనుకుని ఉన్న పీపీల్యాండ్సు కొందరు వ్యక్తులు తమ ఆధీనంలోకి తీసుకుని అక్రమ నిర్మాణాలు చేస్తున్నారన్నారు. ఇలాంటి నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బూక్యా రమేశ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.






## సమస్యల పరిష్కారానికి కృషి

**ఇచ్చోడ, మే 26 (ప్రభాత సమాచారం)**

మండలంలో ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోఆకస్మికంగా పర్యటించారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్ల వద్ద రోడ్డుపై నిల్వ ఉన్న వర్షపు నీటిని తక్షణమే తొలగించి తాత్కాలిక మొరం రోడ్డును పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. పలు కాలనీలకు వెళ్లే దారుల వద్ద నిల్వ ఉన్న నీటిని పరిశీలించి ప్రజలకు అసౌకర్యంగా ఉన్న నీటిని తక్షణమే తొలగించాలన్నారు. ఎమ్మెల్యే వెంట మండల కన్వీనర్ కృష్ణ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ముండే పాండురంగ్, మాజీ ఉప సర్పంచ్ శిరీష్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, సాబీర్, రమేష్, మహేందర్ రెడ్డి, గణేష్ ఉన్నారు.

## నకిలీ విలేకరులపై చర్యలు తీసుకోవాలి

**నిర్మల్, మే 26 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో చలామణి అవుతున్న నకిలీ విలేకరులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, డిపిఆర్ఓ విష్ణులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి భూమయ్య మాట్లాడుతూ... జిల్లాలో సోషల్ మీడియా, వెబ్‌సైట్‌లలో వార్తలను ప్రచురిస్తూ నకిలీ విలేకరులు బ్లాక్ మెయిల్‌కు పాల్పడుతున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన జిల్లా ఎస్పీ జానకి షర్మిల నకిలీ విలేకరులను గుర్తించి వారిపై కేసుల నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డిపిఆర్ఓ విష్ణుకు నకిలీ విలేకరులపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్ముల అశోక్, కోశాధికారి ప్రశాంత్, జిల్లా సంయుక్త కార్యదర్శి మనోజ్‌కుమార్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు రవికుమార్, సభ్యులు సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.



# కుమ్రంభీం జిల్లా సరిహద్దులో ఏనుగుల సంచారం

- అప్రమత్తమైన జిల్లా అటవీశాఖ అధికారులు
- గతేడాది ఏనుగు దాడిలో ఇద్దరి మృతి
- సరిహద్దులో 25 ఏనుగుల గుంపు సంచారం
- భయాందోళనలో సమీప గ్రామాల ప్రజలు

**చింతలమానేపల్లి, మే 26 (ప్రభాత సమాచారం)**

సరిహద్దుల్లో ఏనుగుల సంచారంతో జిల్లా అటవీశాఖ అప్రమత్తమైంది. గతేడాది ఏప్రిల్‌లో చింతలమానేపల్లి మండలం బూరెపల్లి, పెంచికల్‌పేట్ మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులను మహారాష్ట్ర అటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఏనుగు చంపిన విషయం తెలిసిందే. అప్పట్లో ఈ ఘటన సంచలనంగా మారింది. జిల్లా నుంచి ఏనుగు సరిహద్దు దాటేవరకు అధికార యంత్రాంగం తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. మహారాష్ట్రలోని మురుంగావ్ అటవీ ప్రాంతంలో సుమారుగా 25కుపైగా ఏనుగులు ఉన్న గుంపు తిరుగుతూ ఉంటుంది. ఈ ఏనుగుల గుంపు నుంచే జిల్లాకు గతేడాది ఏనుగు వచ్చినట్లుగా అధికారులు అంచనా వేశారు. తాజాగా అదే గుంపునకు చెందిన ఏనుగులు గడ్చిరోలి జిల్లా కేంద్రంలోకి ప్రవేశించాయి. మూడు నెలల నుంచి గడ్చిరోలి జిల్లా కేంద్రం సమీపంలోని కాఠాని, వైన్ గంగ నదీ తీర ప్రాంతాల్లోని గ్రామాల సమీపంలో తిరుగుతున్నాయి. అటవీ ప్రాంతం నుంచి ఏకంగా జిల్లా కేంద్రంలోని పలు కాలనీల్లోకి రావడంతో అక్కడి ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. గడ్చిరోలి నుంచి చాముర్షి వరకు ఉన్న అటవీ ప్రాంతం తెలంగాణ సరిహద్దుకు ఆనుకుని ఉంది. గడ్చిరోలి జిల్లాలోని ఆష్టి సమీపంలోని అటవీ ప్రాంతం చింతలమానేపల్లి మండలానికి ప్రాణహిత నది మాత్రమే హద్దుగా ఉంది. గతేడాది ఇదే ప్రాంతం నుంచి ఏనుగు మన జిల్లాలోకి ప్రవేశించింది. చాముర్షి తాలూకా కేంద్రం సమీపంలోని వ్యాడ్ గ్రామంలో ఒక యువకుడిపై నెలరోజుల క్రితం ఏనుగు దాడి చేయడంతో మృతి చెందాడు.



గడ్చిరోలి పట్టణా నికి మన సరిహద్దు నుంచి 100 కిలోమీటర్ల రోడ్డుమార్గం ఉండగా.. అటవీ ప్రాంతం గుండా 50 లేదా 60 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉంటుంది. గత అనుభవాలను పరిగణ నలోకి తీసుకున్న అటవీశాఖ అధికారులు మహారాష్ట్ర అటవీ అధికారులతో సమాచారం తెలుసుకుంటున్నారు. ఏనుగులు సంచరిస్తున్న కొన్ని వీడియోలు సోషల్ మీడియాలో ప్రచారం అవుతుండగా.. వాస్తవాలు తెలుసుకుంటున్నామని అధికా రులు తెలిపారు. ఖర్జెల్లి ఎఫ్ఆర్ఓ ఇక్బాల్ మాట్లాడుతూ.. సమాచారం కోసం గడ్చిరోలి జిల్లా అటవీ అధికారులతో సంప్రదించామన్నారు. స్థానిక అటవీ శాఖ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారని పేర్కొన్నారు. ఏనుగులు కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోకి ప్రవేశించే అవకాశాలు తక్కువని తెలిపారు.



## ఏటీసీ సెంటర్ పరిశీలన

**ఆదిలాబాద్, మే 26 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్‌లో నూతనంగా నిర్మిస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఇనిస్టిట్యూట్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ బాలూరి గోవర్ధన్ రెడ్డి పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం, టాటా ఫౌండేషన్ సంయుక్తంగా 40 కోట్లతో అందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా 5కోట్ల, టాటా ఫౌండేషన్ వాటా 35 కోట్లతో నిర్మిస్తున్న ఏటీసీ సెంటర్‌ను పరిశీలించి, పనుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. జూన్ మాసం వరకు ఈ సెంటర్ నిర్మాణం పూర్తి కావాల్సి ఉండగా, ఆగస్టు నెల వరకు పూర్తి కానుందని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఐటిఐ కళాశాలను అప్గ్రేడ్ చేయలనే ఉద్దేశ్యంతో ఏటీసీ సెంటర్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. సెంటర్ కోసం ఆదిలాబాద్ జిల్లాకు ఓ ఎలక్ట్రికల్ కారు సైతం రావడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో కళశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ప్రశాంత్, విక్రం ఉన్నారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణకు చర్యలు

**నిర్మల్, మే 26 (ప్రభాత సమాచారం)**



జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ సుదర్శనం తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని విద్యుత్ సిబ్బంది 24 గంటల పాటు సేవలు అందించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రైతులు గృహ వినియోగదారులు వర్షం కురుస్తున్నప్పుడు విద్యుత్ వైర్లను సరి చేయవద్దని వేలాడుతున్న ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలు గమనిస్తే 1912 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. పశువులను మేత కోసం ట్రాన్స్ఫార్మర్లకు దగ్గరగా కోసం తీసుకెళ్లవద్దన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించాలి

**దస్తూరాబాద్, మే 26 (ప్రభాత సమాచారం)**

ప్రజలకు అందుబాటులో ఉండి, కార్యాలయానికి వచ్చే వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తహసీల్దార్ బత్తుల విశ్వంబర్ అన్నారు. దస్తూరాబాద్ మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో సోమవారం కార్యాలయ అధికారులతో, సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్టిఫికెట్ల జారీలో జాప్యం ఉండవద్దని సూచించారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రేషన్ కార్డుల వెరిఫికేషన్లు ఎప్పటికప్పుడు చేయాలని అన్నారు. అంతకుముందు పలు గ్రామాల్లో పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. లారీల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని. వరి కొనుగోళ్లను వేగవంతం చేయాలని నిర్వహకులను ఆదేశించారు. ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ యాదవ రావు, సీనియర్ అసిస్టెంట్ సంతోష్, ఆర్ఐ లు రచన, కార్యాలయ సిబ్బంది, రైతులు,తదితరులు పాల్గొన్నారు.




## ముగిసిన సీపీఐ 21వ మహాసభ




**బెల్లంపల్లి, మే 26 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి సీపీఐ పార్టీ పట్టణ 21వ మహాసభ సోమవారంతో ముగిసింది. పట్టణ సెక్రెటరీ రాజమౌళి అధ్యక్షతన ఈ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభలో సీపీఐ పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ కార్యదర్శిగా రాజమౌళి మరోసారి ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శిగా తిలక్, కోశాధికారిగా రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు వెంకటస్వామి, రాష్ట్ర సమితి సభ్యురాలు పూర్ణిమ, సీనియర్ నాయకులు నరసయ్య కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా మహాసభలో పలు తీర్మానాలు చేశారు. పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం అధిక నిధులు వెచ్చించాలని, మున్సిపల్ ప్రతి వార్డులో రోడ్లను మెరుగుపరిచి ప్రతి కాలనీకి అంబులెన్స్ వెళ్లె విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ కాలనీలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, మున్సిపాలిటీలో వాహనాల కొనుగోలు, అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించకపోవడంపై విచారణ జరిపించాలని, అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులకు వార్డు సభల ద్వారా ఎన్నిక చేసి రాజీవ్ యువ వికాస్ ద్వారా అర్హులైనవారందరికీ రుణాలు మంజూరు చేయాలని, ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడి హెట్టి వద్ద నిర్మించాలని తీర్మానించారు. బెల్లంపల్లి పట్టణానికి ఎలాంటి నష్టం జరగకుండా బొగ్గు నుండి ఉత్పత్తి అయ్యే మిథిన్ గ్యాస్ పరిశ్రమను నెలకొల్పాలని, గిరిజనులు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని తీర్మానం చేశారు. లక్ష్మీనారాయణ, ఉపేందర్, పట్టణ కార్యవర్గ సభ్యులు రామచందర్, శంకర్, రమేష్, రాజేందర్ పాల్గొన్నారు.

## 3 రోజులు భారీ వర్షాలు.. వాతావరణ శాఖ హెచ్చరిక

**ఆదిలాబాద్, మే 26 (ప్రభాత సమాచారం)**

హైదరాబాద్ వాతావరణ శాఖ ఉమ్మడి జిల్లా ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. రానున్న మూడు రోజుల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. 27,28,29 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉత్తర తెలంగాణపై ద్రోణి కొనసాగుతున్న నేపథ్యంలో గురువారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మంగళవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని తెలిపింది. అల్పపీడనం కారణంగా నాలుగు రోజులు వర్షాలు పడతాయని వెల్లడించింది.

## ఆపరేషన్ సిందూర్‌తో శత్రుదేశాల్లో వణుకు

**బెల్లంపల్లి, మే 26 (ప్రభాత సమాచారం)**

ఆపరేషన్ సింధూర్‌తో శత్రుదేశాల్లో వణుకు పుట్టిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్ గౌడ్, మాజీ ఎ మ్మెల్యే అము రాజుల శ్రీదేవి అన్నారు. సోమవారం పట్టణంలోని టేకుల బస్తీ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు బీజేపీ నాయకులతో కలిసి తిరంగ ర్యాలీ నిర్వహించారు. పహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తూ ర్యాలీని చేపట్టామన్నారు. ప్రధాని మోదీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ తో శత్రుదేశాలకు ముచ్చమటలు పట్టాయన్నారు. నాయకులు రమేశ్, సంతోష్, కళ్యాణి, కేశవరెడ్డి, గోవర్ధన్ పాల్గొన్నారు.






## రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో క్రీడా పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**ఆదిలాబాద్, మే 26 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాలలో నిర్వహిస్తున్న ట్రైసన్ కప్ స్టేట్ చాంపియన్షిప్ పోటీల్లో జిల్లా కేంద్రంలోని ఆదిలాబాద్ క్రీడా పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. అండర్-17 బాలికల విభాగంలో 48-50 కిలోల కేటగిరీలో టి.నిహారిక, అండర్-14 విభాగంలో 49-52 కేజీల కేటగిరిలో బి.నిఖిల్ కుమార్, 35-37 కేజీల కేటగిరీలో నందిని బంగారు పతకాలు సాధించారు. అలాగే 40-43 కేజీల కేటగిరిలో బి.అశ్విని రజత పతకంతో సత్తాచాటినట్లు బాక్సింగ్ కోచ్ ఎం. సాయికుమార్ తెలిపారు. ఇందులో నిహారిక జూన్ 3 నుంచి 7వరకు గోవా వేదికగా నిర్వహించనున్న ఫస్ట్ గోవా ఇన్విటేషనల్ జూనియర్ చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొననున్నట్లు కోచ్ వెల్లడించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతగా నిలవడంపై డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు, ఆదిలాబాద్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయేందర్, జనరల్ సెక్రెటరీ ఎంఏ.బేగ్ తదితరులు విద్యార్థులను అభినందించారు.

## నేడు ఉమ్మడి జిల్లా స్థాయి హాకీ ఎంపిక పోటీలు

**ఆదిలాబాద్, మే 26 (ప్రభాత సమాచారం)**

జిల్లాకేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో మంగళవారం ఉమ్మడి జిల్లాస్థాయి సబ్ జూనియర్ బాలుర హాకీ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు హాకీ అసో సియేషన్ జిల్లా అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్ రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు. 2009 జనవరి 1 తర్వాత జన్మించిన వారు అర్హులని తెలిపారు. అర్హులైన క్రీడాకారులు స్టేడియంలో శిక్షకులు జే.రవీందర్, వై.శేఖర్, పి.శ్రీనివాస్, మహమ్మద్, అశోక్, అతుల్, గోవింద్ వద్ద రిపోర్ట్ చేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**మందమర్రి, మే 26 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రంలో అర్హులకే సంక్షేమ పథ కాలను తమ ప్రభుత్వం అందిస్తుందని, సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు వెళ్తుందని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి తెలిపారు. సోమవారం మందమర్రిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో తమ 15 నెలల పాలనకు చాలా తేడా ఉందన్నారు. బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం కోలుకోలేని విధంగా దె బ్బతిందని, ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైందని, అప్పుల కుప్పగా మార్చారన్నా రు. అయినా సంక్షేమ పథకాలకు పెద్ద ఎత్తున నిధులను మంజూరు చేస్తూ ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గంలో 3 వే ల మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను ఎంపిక చేశామన్నారు. అర్హులైన వారందరికి గృహాలు వస్తాయని, అసత్య ప్రచారాలను నమ్మవద్దన్నారు. రా ష్ట్రంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు చాలా మంది రైతులు నష్టపోయారని, చేతికి వచ్చిన పంట తడిసి ముద్ద అయ్యిందని తెలిపారు. తడిసిన ధాన్యాన్ని తప్పకుండా కొనుగోలు చేస్తామన్నారు.



నియోజకవర్గంలో అమృత పథకం కింద వంద కోట్లు కేటాయించామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధ సంఘాల నాయకులు నోముల ఉపేందర్‌గౌడ్, సుద ర్శన్, దుర్గం నరేష్, బండి సదానందం, రమేష్, తిరుమల్ పాల్గొన్నారు.



## డీపీవోగా రమేశ్ బాధ్యతల స్వీకరణ

**ఆదిలాబాద్, మే 26 (ప్రభాత సమాచారం)**

జిల్లా పంచాయతీ అధికారిగా గుడిపెల్లి రమేశ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో డీపీవోగా ఉన్న శ్రీలతను కమిషనర్ కార్యాలయానికి బదిలీ చేసిన ప్రభుత్వం నిర్మల్ డీఎల్పీవోగా పనిచేస్తున్న రమేశ్‌ను ఇక్కడ నియమించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 14న ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో డీఎల్పీవోగా ఉన్న ఆయనను రీడిప్లాయ్ మెంట్ కింద డీపీవోగా నియమిస్తూ అదే నెల 25న మరో సారి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ క్రమంలో అదేనెల 27న నిర్మల్ డీఎల్పీవోగా రిలీవై జిల్లాలో విధుల్లో చేరేందుకు వచ్చిన ఆయన కలెక్టర్‌ను కలిశారు. అయితే కోడ్ ముగిసేవరకు వేచి ఉండాలని కలెక్టర్ ఆయనకు సూచించారు. తీరా కోడ్ ముగిసినా విధుల్లో చేర్చుకోలేదు. దీంతో అప్పటి నుంచి ఆయన ఏపోస్టులోలేకుండా వెయిటింగ్‌లోనే కొనసాగారు. తాజాగా రమేశ్‌ను తప్పనిసరిగా విధుల్లో చేర్చుకోవాలని ఆదేశిస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ 24నఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలోనే ఆయన బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్‌ను రమేశ్ మర్యాదపూర్వకంగా కలిసి రిపోర్టు చేశారు.

## పోడు రైతులను ఇబ్బంది పెట్టొద్దు

**బెజ్జూర్, మే 26 (ప్రభాత సమాచారం)**

పోడు రైతుల సాగు బడిని అటవీ అధికారులు అడ్డుకోవడం దారుణమని ఎమ్మెల్యే హరీష్ బాబు అన్నారు. సోమవారం పెంచికల్‌పేట మండలం జైహింద్పూర్ శివారులో పోడు భూముల్లో అటవీ అధికారులు దున్ని మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నారని ఆ ప్రాంతాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. పోడు భూముల్లో మొక్కలు నాటవద్దని సూచించారు. అటవీ శాఖ అధికారులు, పోడు రైతులతో హరీష్ బాబు మాట్లాడారు. పోడు, సాగు చేస్తున్న రైతులకు అటవీశాఖ అధికారులు ఇబ్బంది పెట్టొద్దని, రైతుల జీవనోపాధికి ఆటంకం కలిగించవద్దన్నారు. రైతులు కూడా కొత్తగా అడవిని నరకవద్దని సూచించారు. గత రెండు రోజుల క్రితం అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో మంత్రి సీతక్క అధికారులు తో మాట్లాడి ఫారెస్ట్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని, దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోడు రైతులు ఎవరు అధైర్య పడవద్దు అండగా నిలిచి, సాగు బడికి సహకరిస్తాను అని రైతులకు హామీ ఇచ్చారు.

## జమిలి ఎన్నికలతోనే అభివృద్ధి సాధ్యం

**ఆసిఫాబాద్, మే 26 (ప్రభాత సమాచారం)**

జమిలి ఎన్నికలు జరుగుతునే దేశం మరింత అభివృధిలో ముందుకు వెళ్లుతుందని వన్ నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని భాజపా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ధోని శ్రీశైలంతో కలిసి ఉద్యోగులు, మేధావులు, వ్యాపారస్థులు, న్యాయవాదులు ఉపాధ్యాయులు విద్యార్థులతో పాటు పలు వర్గాలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రస్తుతం చేపడుతు న్న ఎన్నికల విధానం ద్వారా ఆర్థిక భారం పడుతుందన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక చేపట్టడం ద్వారా ఆర్థిక భారం చాలా వరకు తగ్గుతుందని, అభివృద్ధిలో దేశం ముందుకు వెళ్లుతుందన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నికపై వారి నుండి అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ కార్యక్ర మంలో నాయకులు మల్లికార్జున్, విజయ్, లక్ష్మి, దీపక్ రావ్, ప్రసాద్ గౌడ్, పెంటయ్య, తదితరులు ఉన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్, మే 26 (ప్రభాత సమాచారం)**

రైతులకు సంబంధించిన జొన్న కొనుగోళ్ల డబ్బులు త్వరగా విడుదల చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఎమ్మెల్యే పాయల్ శంకర్ కోరారు. మంత్రి కార్యాలయంలో సోమవారం కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జొన్న కొనుగోళ్లకు సంబంధించిన డబ్బులు విడుదల కాకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. వానాకాలం పంటకు పెట్టుబడి లేక అప్పు చేయాల్సిన దుస్థితి వస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి రైతు భరోసా నిధులు సైతం వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

## లైసెన్స్ సర్వేయర్లు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**ఆసిఫాబాద్, మే 26 (ప్రభాత సమాచారం)**

లైసెన్స్ సర్వేయర్ల కోసం ప్రభుత్వం అందిస్తున్న శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ రైతువేదికలో సోమవారం లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ ప్రారంభానికి హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి నూతన ఆర్వోఆర్ చట్టంలో సర్వేయర్ల పాత్ర కీలకమైందన్నారు. చట్టంతో పాటు భూమి కొలతల్లో ప్రతీఅంశంపై అవగాహన ఉండాలని సూచించారు. వారసత్వ పాలు పంపకాలు, కొనుగోలు పట్టాల మార్పిడిలో సర్వేయర్లు మోకాపైకి వెళ్లి కొలతలు తీసి నక్ష సమర్పించడం ద్వారా భవిష్యత్తులో వివాదాలు ఉండవన్నారు. 50 రోజులపాటు శిక్షకులు నేర్పించే అంశాలపై పట్టుసాధించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా భూమి కొలతల అధికారి సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.






## బాధితులకు సత్వర న్యాయం

**ఆసిఫాబాద్, మే 26 (ప్రభాత సమాచారం)**

ఫిర్యాదులు స్వీకరించి బాధితులకు సత్వర న్యాయం చేస్తామని ఎస్పీ డీవీ శ్రీనివాసరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో సోమవా రం నిర్వహించిన గ్రీవెన్స్ అర్జీదారుల నుంచి 12 ఫిర్యాదులు స్వీకరించారు. ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి సమస్యలు చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలన్నారు. అధికారుల దృష్టికి వచ్చిన ప్రజల సమస్యలను సాధ్యమైనంతత్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

**జైపూర్, మే 26 (ప్రభాత సమాచారం)**

యాజమాన్యం నిర్దేశించిన వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని సింగరేణి ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ విభాగం జీఎం మనోహర్ సూచించారు. ఆర్కే 7, ఆర్కే న్యూటెక్, ఏకే 1ఏ గనులను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం ఎం.శ్రీనివాస్, గని అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆర్కే7 గని వార్షిక ఉత్పత్తి లక్ష్యం 3.6 లక్షల టన్నులని, ఆర్కే న్యూటెక్ గని ఉత్పత్తి లక్ష్యం 1.6 లక్షల టన్నులని తెలిపారు. దీని సాధనకు తగిన ప్రణాళికలు రూపొందించుకో వాలని సూచించారు. ఐకే1 ఏ గని జీవితకాలం పెంచడానికి కావాల్సిన ప్రణాళికలు ప్రాజెక్టు ప్లానింగ్ సిద్ధం చేయాలని దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొత్త ప్రణాళికతో ఐకే1-ఏ గని జీవిత కాలం సుమారు 40 సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. సమీక్షలో గ్రూప్ ఏజెంట్ రాజేందర్, ఆర్కే న్యూటెక్ గని మేనేజర్ స్వామి రాజు, ఆర్కే7 గని మేనేజర్ తిరుపతి, ఐఈడీ ఎస్ఈ కిరణ్ కుమార్, ఇందారం గ్రూపు ఏజెంట్, ప్రాజెక్టు అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, గని మేనేజర్ నాగన్న, ఇందారంగని గ్రూపు ఇంజినీర్ రామకృష్ణారావు, ఇండస్ట్రీయల్ ఇంజనీర్ కిరణ్ కుమార్, సీనియర్ సర్వే అధికారి వర్మ, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## కష్టపడే కార్యకర్తలకు అండగా ఉంటాం



**ఆసిఫాబాద్, మే 26 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ పరిశీలకుడు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్ అలీ, ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. మండలంలోని ఇట్యాల గ్రామంలో సోమవారం డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు అధ్యక్షతన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలకు సూచించారు. గ్రామ, మండల స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్యగౌడ్, జెడ్పీ మాజీ చైర్మన్ సిడాం గణపతి, మాజీ జెడ్పీటీసీ రామారావు, నాయకులు గజ్జెల సురేశ్, బ్రహ్మయ్య, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ పత్రాలతో మోసం చేసిన

## ప్రభుత్వ ఉద్యోగి అరెస్ట్

**ఆదిలాబాద్, మే 26 (ప్రభాత సమాచారం)**

అక్రమ రిజిస్ట్రేషన్ పత్రాలు సృష్టించి మోసం చేసిన కేసులో ఓ ప్రభుత్వ ఉద్యోగిని వన్టన్ పోలీసులు సోమవారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్లో సీఐ సునీల్ కుమార్ ఈ మేరకు వివరాలు వెల్లడించారు. నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా పనిచేసిన కొండూరి గంగాధర్ విద్యానగర్కు చెందిన సయ్యద్ రజాక్ సర్వే నం.346, ప్లాట్ నం.191 అటెండర్ కాలనీలో ప్లాట్ విక్రయించాడు. పదవిని దుర్వినియోగం చేసి సుమిత్రబాయి అనే అటెండర్ పేరుపై నకిలీ దస్తావేజులు తయారు చేసి బాధితుడికి విక్రయించాడు. సయ్యద్ రజాక్ ఈ ప్లాట్ను బ్రహ్మకంటి సత్యనారాయణకు విక్రయించగా, ఆయన నళినికి ప్లాటు అమ్మాడు. ఆమె బ్యాంక్ రుణం తీసుకుని ఇల్లు నిర్మించే క్రమంలో అక్కడికి వెళ్లి స్థల యజమాని తోట ఆశమ్మ అభ్యంతరం తెలిపింది. దీంతో మోసం వెలుగులోకి వచ్చింది. మొదట ప్లాట్ కొనుగోలు చేసిన సయ్యద్ రజాక్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయగా, విచారణ చేపట్టారు. కొండూరి గంగాధర్ అక్రమంగా సుమిత్రబాయి సహకారంతో, ఆమెను బెదిరించి అక్రమ పత్రాలు సృష్టించినట్లు తేలిందని సీఐ తెలిపారు. నిందితుడిని రిమాండ్కు తరలించినట్లు పేర్కొన్నారు. గంగాధర్ ప్రస్తుతం జెడ్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా ఇటీవల ఈ వ్యవహారానికి సంబంధించి బాధితుడు అధికారులకు ఫిర్యాదు చేశాడు. కలెక్టర్ విచారణకు ఆదేశించారు. జెడ్పీ సీఈఓ జితేందర్ రెడ్డి విచారణ చేపట్టి అక్రమాలు జరిగినట్లుగా నిర్ధారిస్తూ కలెక్టర్కు నివేదిక అందజేశారు. దాని ఆధారంగా గంగాధర్ను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ కలెక్టర్ రాజర్షిషా ఉత్తర్వులు జారీచేశారు.




# ప్రజావాణిలో గోడు వెల్లబోసుకున్న అర్జీదారులు

**ఆసిఫాబాద్, మే 26 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి వినతులు వెల్లువలావచ్చాయి. వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తరలివచ్చి అధికారుల ఎదుట గోడు వెల్లబోసుకున్నారు. సమస్యలు పరిష్కరించాలని విన్నవించుకున్నారు. కలెక్టర్ వెంకటేశ్ దోత్రే మాట్లాడుతూ అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి వేగంగా పరిష్కరించాలని సూచించారు. అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆర్డీవో లోకేశ్వర్ రావుతో కలిసి ఆయన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంటి వద్ద మురుగు కాలువను ఆక్రమించడంతో మురుగు నీరంతా ఇంట్లోకి చేరుతుందని, ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కాగజ్నగర్ పట్టణం ఇర్ఫాన్నగరఎకు చెందిన శ్రీకాంత్ కోరాడు. తన తండ్రి పేరిట ఉన్న భూమిని ఇతరులు ఆక్రమించారని, న్యాయం చేయాలని కౌటాల మండలం కనికి గ్రామానికి చెందిన మడే లక్ష్మయ్య దరఖాస్తు చేసుకున్నాడు.



ఆసిఫాబాద్ మండలం చోరపల్లి గ్రామ శివారులోని భూమిని ఆక్రమించారని మిట్ట మల్లన్న ఫిర్యాదు చేశాడు. సింగరేణి ఉపరితల గనిలో తిర్యాణి మండలం దేవాయిగూడ గ్రామంలోని ఇళ్లను కోల్పోయామని నష్ట పరిహారం ఇచ్చి ఉపాధి చూపాలని రెబ్బెన మండలం గోలేటిలోని గౌతమ్నగర్కు చెందిన బోయిని సురేందర్ దరఖాస్తు చేసుకున్నాడు. పోస్టాఫీస్లో డిపాజిట్ చేసిన రూ.లక్ష ఇప్పించాలని కాగజ్నగర్ పట్టణంలోని నజ్రూలనగర్కు చెందిన కవిత అర్జీ సమర్పించింది. తమ గ్రామానికి తాగునీటిని అందించాలని సిర్పూర్(యూ) మండలం రాఘవాపూర్ పంచాయతీ పరిధిలోని మారుగూడ గ్రామస్తులు కోరారు. ఇళ్ల పైనుంచి వెళ్తున్న విద్యుత్ తీగలు తొలగించాలని కేబీనగర్ కాలనీ వాసులు విన్నవించారు. తన కుమార్తె పిడుగుపాటుతో మరణించిందని, ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందించాలని పోతెపల్లికి చెందిన చంద్రయ్య కోరాడు.

## క్రీడాకారిణికి ఆర్థిక సాయం

**ఆసిఫాబాద్, మే 26 (ప్రభాత సమాచారం)**



ఆసియా కప్ అత్యాపత్యా పోటీలకు ఎంపికైన క్రీడాకారిణి సుహాసినిని జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మి శాలువాతో సన్మానించారు. రూ.25 వేల ఆర్థికసాయం అందించారు. గిరిజన డిగ్రీ గురుకుల పాఠశాలలో సెకండి యర్ చదువుతున్న సుహాసిని ఫిబ్రవరి 6 నుంచి 8 వరకు కేరళలో జాతీయ స్థాయి సీనియర్ ఫెడరేషన్ అత్యాపత్యా పోటీల్లో ప్రతిభ చూపింది. ఈ నెల 30 నుంచి జూన్ 1 వరకు వెస్ట్ బెంగాల్లో జరిగే ఆసియా కప్ పోటీల్లో పాల్గొననుంది.

## కలెక్టర్ను కలిసిన నాల్గవ తరగతి ఉద్యోగులు

**ఆసిఫాబాద్, మే 26 (ప్రభాత సమాచారం)**



తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేను మర్యాదపూర్వ కంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఇటీవల నాల్గవ తరగతి ఎంప్లాయిస్ యూనియన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా కార్యవర్గం ఏర్పాటు అయిన సందర్భంగా కలెక్టర్తో పాటు సంబంధిత జిల్లా అధికారులను కలిశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కాంబ్లే సుభాష్, అసోసియేట్ ప్రెసిడెంట్ ఆర్. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జి దేవిదాస్, ఉపాధ్యక్షుడు రమేష్, కార్యదర్శి సురేష్ ఉన్నారు.



# వానాకాలం సాగుకు సన్నద్ధం

- దుక్కులు సిద్ధం చేసుకుంటున్న రైతులు
- గత ఏడాది కంటే పెరగనున్న విస్తీర్ణం
- అందుబాటులో ఎరువులు, విత్తనాలు
- అంచనాకు మించి విత్తనాలు.. సరిపడా ఎరువులు
- ప్రణాళిక రెడీ చేసిన వ్యవసాయ శాఖ

**ఆదిలాబాద్ ప్రతినిధి, మే 26 (ప్రభాత సమాచారం)**

యాసంగి ముగిసి వానాకాలం పంటల సీజన్ ప్రారంభం అవుతున్నది. ఈ నేపథ్యంలో జిల్లాలో ఎంత విస్తీర్ణంలో ఏయే రకాల పంటలను సాగు చేయనున్నారు.. ఆ పంటలకు ఎంత ఎరువులు అవసరం కానున్నాయి.. విత్తనాలు ఎన్ని కావాలి.. అనే విషయమై జిల్లా వ్యవసాయ శాఖాధికారులు సాగు ప్రణాళికను సిద్ధం చేశారు. మరో వైపు వానాకాలం పంటల సాగుకు జిల్లా రైతాంగం సన్నద్ధమవుతోంది. దుక్కులు దున్ని చేలను చదును చేసే పనుల్లో బిజీగా మారారు. వానాకాలం పంటల సాగుకు జిల్లా రైతాంగం సన్నద్ధమవుతోంది. దుక్కులు దున్ని చేలను చదును చేసే పనుల్లో బిజీగా మారారు. మరోవైపు భూసారం పెంచేందుకు అందుబాటులో ఉన్న వారు సేంద్రియ ఎరువులతో పాటు చెరువు మట్టిని పొలాల్లో వేస్తున్నారు. జిల్లాలో యాసంగితో పోల్చితే వానాకాలంలోనే పంటల సాగు అధికంగా ఉంటుంది. కేవలం వర్షాధారంగానే 70 శాతం వరకు సాగవుతుంటుంది. దీంతో ఈ సీజన్ వస్తుందంటే జిల్లా రైతులంతా బిజీ అవుతారు. ప్రధానంగా జిల్లాలో పత్తిని ఎక్కువగా పండిస్తారు. ఆ తర్వాత సోయా, కందులు, ఇతరత్రా పంటలు సాగు ఉంటుంది. గత వానాకాలంలో 5లక్షల 79వేల 124 ఎకరాల్లో పంటలు సాగు కాగా, ఈ ఏడాది 5లక్షల 85వేల 350 ఎకరాల్లో సాగు కానున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. జిల్లాలో ఈ ఏడాది కూడా పత్తి, సోయా, కంది పంటలు అధిక విస్తీర్ణంలో సాగు కానున్నాయి. ఇందులో 75 శాతం వరకు పత్తి ఉండనుంది. గతేడాదితో పోల్చితే ఈ సారి పత్తి సాగు విస్తీర్ణం పెరగనుందని, అలాగే సోయా కొంత తగ్గే అవకాశముందని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. మరోవైపు ఈ ఏడాది పత్తి విత్తనాలు విరివిగా లభ్యమయ్యే పరిస్థితి ఉండడంతో రైతులు అటువైపే మొగ్గుచూపే అవకాశం ఉందని చెబుతున్నారు. వానాకాలం పంటల సాగు కోసం వ్యవసాయ శాఖ ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ సీజన్లో ఏయే పంటలు ఎంత సాగవుతాయి.. దానికి అనుగుణంగా విత్తనాలు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయా.. అనే అంశంలో ఇప్పటికే ఆయా విత్తన కంపెనీలతో వ్యవసాయ శాఖ సమావేశాలు పూర్తి చేసింది. ఈ సీజన్లో పత్తి విత్తనాల ప్యాకెట్లు అంచనాకు మించి అందజేసేందుకు కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో గతంలో మాదిరి విత్తనాల కొరత ఏర్పడేందుకు ఆస్కారమే లేదని పేర్కొంటున్నారు. కలెక్టర్ రాజర్షిషా ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ టీంలను ఏర్పాటు చేసి నకిలీ విత్తనాల విక్రయాలు అరికట్టేందుకు యంత్రాంగం పాటుపడుతుంది.



# మత్తు కళ్లతో పిచ్చెక్కిస్తున్న కేతిక..

రొమాంటిక్ సినిమాతో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన కేతిక శర్మ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. తాజాగా కలర్ ఫుల్ శారీలో ఉండే ఫొటోలను షేర్ చేసింది. మత్తు కళ్లతో పిచ్చెక్కిస్తున్న ఈ ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన రొమాంటిక్ సినిమాతో ఇండస్ట్రీకి కేతిక శర్మ ఎంట్రీ ఇచ్చింది. మోడలింగ్‌లో కెరీర్‌ను ప్రారంభించి సినిమాల్లోకి వచ్చింది. నటించినవి కొన్ని సినిమాలు అయిన కూడా ఆశించినంత స్థాయిలో ఈమెకు ఫలితాలను ఇవ్వలేదు. ఈ బ్యూటీ తాజాగా కలర్ ఫుల్ శారీలో ఉన్న ఫొటోలను షోషల్ మీడియాలో షేర్ చేసింది. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.



# సంక్రాంతికి 'అనగనగా ఒకరాజు'

నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి జంటగా తెరకెక్కుతోన్న కొత్త చిత్రం 'అనగనగా ఒక రాజు' . దర్శకుడు మారి ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నాడు. ఈ కామెడీ ఎంటర్‌టైనర్ మూవీ నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన అప్డేట్‌లకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇక ఈ మూవీ ఎప్పుడెప్పుడు రిలీజ్ అవుతుందా అని అభిమానులు, ప్రేక్షకులు తెగ వెయిట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో వారి వెయిటింగ్‌కు మేకర్స్ చెక్ పెట్టారు. తాజాగా ఈ మూవీ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 14న ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు స్పెషల్ వీడియోను రిలీజ్ చేశారు. ప్రస్తుతం అది మంచి ట్రెండ్ అవుతోంది.



# గుణశేఖర్ యూత్ ని టార్గెట్ చేసాడా ?

'నిప్పు' తర్వాత గుణశేఖర్ సినిమా ఫార్మెట్ మార్చేసిన సంగతి తెలిసిందే. పాన్ ఇండియాలో గొప్ప చిత్రాలు చేయాలని సంకల్పించి ముందుకు కదిలాడు. తొలి ప్రయత్నం `రుద్రమదేవి` మంచి ఫలితాన్నే అందిం చింది. చారిత్రాత్మక నేపథ్యం గల కథలు కూడా గుణ డీల్ చేయగలడని `రుద్రమదేవి`తో ప్రూవ్ అయింది. కానీ ఎందుకనో ఆ సక్సెస్ ని కంటున్యూ చేయలేకపోయాడు. `రుద్రమదేవి` తర్వాత మరో సినిమా చేయ దానికి ఏకంగా ఎనిమిదేళ్లు సమయం పట్టింది. అదే 'శాకుంతలం'. అయితే ఈ సినిమా అంచనాలు అందుకోవడంలో విఫలమైంది. పెట్టిన పెట్టుబడి కూడా రికవరీ చేయలేకపోయింది. భారీగా నష్టాలొచ్చాయి. ఈ రెండు సినిమాల మధ్యలో `హిరణ్యకశిప` అనే ప్రాజెక్ట్ ప్లాన్ చేసాడు. కానీ వివాదాల కారణంగా అది ఆగిపోయింది. ఈ నేపథ్యంలో తాజాగా గుణశేఖర్ మళ్లీ యూటర్న్ తీసుకున్నట్లు కనిపిస్తుంది. కెరీర్ ఆరంభం గుణ శేఖర్ ని మళ్లీ సీన్ లోకి తెచ్చినట్లు కనిపిస్తుంది. ప్రస్తుతం ఆయన స్వీయా దర్శకత్వంలో 'యూఫోరియా' అనే సినిమా తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. యూత్ టార్గెట్ గా చేసిన చిత్రంగా రివీల్ చేసారు. యువతరం మెచ్చే ఆసక్తికర కథ, కథనాలతో వస్తు న్నట్లు ప్రకటించారు. యూత్ టార్గెట్ చిత్రమైనా తన మార్క్ చిత్రమని అన్నారు. తన నుంచి రొటీన్ కు భిన్నమైన సినిమాలు మాత్రమే వస్తాయన్నారు. ఈ సందర్భంగా `చూడాలని ఉంది`, `రామాయణం`, `ఒక్కడు` చిత్రాలను గుర్తు చేసారు. `యూఫోరియా` కూడా అలాంటి కథాంశమే అంటున్నారు. మొత్తానికి గుణసార్ మళ్లీ పాత పద్దతిలో కమర్షియల్ ఫార్మెట్ లో సినిమాలు తీయడం మొదలు పెట్టినట్లు తెలుస్తుంది. ఆయన నుంచి ఇలాంటి టర్నింగ్ ఊహించనిదే . టాలీవుడ్ పాన్ ఇండియాలో దూసుకుపోతున్న వేళ గణశేఖర్ ఇలా యూటర్న్ తీసుకుంటాడని ఊహించలేదు.



# అబార్షన్ చేయించుకోమని ఒత్తిడి చేస్తున్నారు

హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ అతి తక్కువ సమయంలోనే టాలీవుడ్ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. వరుస సినిమాలతో బ్లాక్ బస్టర్ హిట్లు అందుకుని స్టార్ హీరోయిన్‌గా పేరుపొందారు. రామ్ చరణ్, ఎన్టీఆర్, మహేశ్ బాబు, అల్లు అర్జున్ వంటి యంగ్ అండ్ స్టార్ హీరోలతో నటించి ఫుల్ క్రేజ్ అందుకున్నారు. అయితే ఇప్పుడు ఆమెకు టాలీవుడ్‌లో అవకాశాలు కరువయ్యాయి. దీంతో ఆమె బాలీవుడ్‌కు మకాం మార్చింది. అక్కడ సినిమాలు చేస్తూ బాగా పాపులర్ అయింది. అదే సమయంలో నిర్మాతతో ప్రేమలో పడి పెళ్లి చేసుకుంది. ప్రస్తుతం నటి రకుల్ హ్యాపీ లైఫ్ లీడ్ చేస్తుంది. ఇదే తరుణంలో ఆమె తాజాగా అబార్షన్‌పై సంచలన వ్యాఖ్యలు చేసింది. ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడింది. చాలా మంది చేసే తప్పు అబార్షన్ అని అన్నారు. మహిళల్లో ఇది తీవ్రమైన బాధ అని తెలిపారు. అనుకోకుండా ప్రెగ్నెన్సీ వచ్చినపుడు చాలా మంది అబార్షన్ చేయించుకోమని ఈజీగా చెప్పేస్తారని.. కానీ ఆ బాధ ఒక్క మహిళకు మాత్రమే తెలుస్తుందని అన్నారు. అప్పుడే పిల్లలు వద్దు అనుకునే వారికోసం ఎన్నో మార్గాలు ఉన్నాయన్నారు. వాటిని వదిలేసి అబార్షన్ బాట పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ అది మహిళలకు ఎంత కష్టమో ఎవరూ అర్థం చేసుకోవడం లేదని అన్నారు. సాధారణంగా స్కిన్ లేయర్ పిల్ వేస్తేనే ఎంతో నొప్పి ఉంటుంది.. అలాంటిది ఒక జీవాన్ని బాడీ నుంచి తొలగించాలంటే అది మహిళలకు శారీరకంగానూ, మానసికంగానూ చాలా భయంగా ఉంటుంది. ఇప్పటికీ 5గురిలో ఇద్దరు మహిళలు మూడు నుంచి ఐదు అబార్షనలు చేయించుకుంటున్నారన్నారు. ఈ నొప్పి గురించి భర్తలు తెలుసుకుని.. తమ భార్యలకు మద్దతు పలకాలని నటి రకుల్ ప్రీత్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆమె వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి.





# మన పచ్చళ్లు... మహో రుచి..!

■ నోరూరించే పచ్చళ్ల రుచులు ■ ప్రతి ఇంట్లో ఉండే మామిడి పచ్చడి ■ రుచి చూస్తే నాలుక జివ్వు.. ■ ఆరు నెలలు అదిరే సీజన్

■ స్వయం ఉపాధిలో మహిళలు.. ■ మార్కెట్‌లో మామిడికాయల విక్రయాల జోరు ■ మంచిర్యాల జిల్లాలో అరుదైన మేలు రకాల సాగు

■ దేశంలోనే విశేష గుర్తింపు ■ సుమారు 50రకాలకుపైగా పండ్లు లభ్యం ■ విదేశాల నుంచి ఆర్డర్లు..

**వేసవి వచ్చిందంటే మామిడికి భలే గిరాకీ...** ఆవకాయ పచ్చడి విషయంలోనూ ప్రాంతాల వారీగా, పిలిచే పేరుతో పాటు తయారు చేసే విధానంలోనూ కొన్ని తేడాలు కనిపిస్తాయి.. మామిడి ముక్కలతో చేసే దాన్ని ఆవకాయ, మాగాయ అని, మామిడి కోరుతో చేసే దాన్ని మామిడి ఊరగాయ అని అంటారు.. వంటల్లో ఉన్న ప్రతిభను రంగరించి ఊరగాయలకు పేర్లు తీసుకొస్తున్నారు మగువలు.. పచ్చళ్ల కోసం వినియోగించే మామిడికాయలు, సరుకుల ధరలు కూడా పెరిగిపోయి వామ్మో అనిపిస్తున్నాయి.. వేసవి ముంగింపు రాగానే అందరి ఇళ్లల్లో మహిళలు పచ్చళ్లు పెట్టడంలో బిజీబిజీగా మారిపోతారు.. కొంచెం కారం.. పుల్లపుల్లగా నోరూరించే కొత్త ఆవకాయ పచ్చడి వేడివేడి అన్నంలో తింటే ఆ మజానే వేరు.. వేసవి పచ్చళ్ల సీజన్ కావడంతో ఎక్కడ చూసిన మార్కెట్‌లో సందడి... హడావుడి కనిపిస్తోంది.. ఆవకాయంలో సుమారుగా 15రకాల పచ్చళ్లు ఉన్నాయి.. మామూలు ఆవకాయ, వెల్లుల్లి, మాగాయ, పచ్చ ఆవకాయ (పసుపు పచ్చ), బెల్లం ఆవకాయ, బెల్లం మాగాయ, పులిహోర ఆవకాయ, తొక్కుడు పచ్చడి, మెంతి ఆవకాయ(ఉగాది పచ్చడిలా పుల్లగా, తియ్యగా ఉంటుంది), పెసర ఆవకాయ, నువ్వుపిండి ఆవకాయ, మసాలా ఆవకాయ, పంచదార, కొబ్బరి ఆవకాయ ఇలా పలు రకాల ఆవకాయలను తయారు చేస్తున్నారు. ఆవకాయ పెట్టేందుకు రసాలు, చిన్న, పెద్ద రసాలు, జహంగీర్, తదితర పేర్లతో ప్రాంతాల వారీగా ఆవకాయను తయారు చేస్తుంటారు.

## మామిడి పచ్చడి తయారీ ఇలా..

పచ్చళ్లలో అగ్రస్థానంలో ఉండేది మామిడి.. వేసవికాలంలో ఎవరి ఇంట్లోనైనా మామిడి పచ్చడి గుమగుమలు నోరూరిస్తాయి.. ముక్కలు కొట్టిన కాయలు ఊరబెడుతూ ఊరిన తర్వాత వాటిలో ఎల్లిపాయలు, ఆవాలు వేసి పోపు పెడుతుంటే వచ్చే వాసనే తినాలనిపించేలా ఉంటుంది.. మార్కెట్‌లో మంచి మామిడికాయలను తీసుకొని వాటిని ముక్కలుగా చేసుకుంటారు.. సరైనా పాళ్లలో ఉప్పు, కారం, ఆవాల పొడి, జీలకర్ర, మెంతుల పొడి కలిపి ముక్కలకు పట్టించి ఊరబెడుతారు.. తర్వాత వాటిని పోపు పెడతారు.. మామిడి పచ్చడిలో పోషకాలు కూడా అనేకం ఉంటాయి.. మామిడిలో 37కేలరీల శక్తి, విటమిన్ ఏ, సీతో పాటు సోడియం అధికంగా ఉంటుంది.. కొలెస్ట్రాల్ ఉండకపోవడం వల్ల ఆరోగ్యానికి ఎలాంటి హానీ చేయదు.. ఒక కప్పు మామిడి పచ్చడిలో కొవ్వు తొమ్మిది గ్రాములు, కార్బొహైడ్రేడ్3 గ్రాములు, కాల్షియం, ఐరన్ వంటి పోషకాలు ఉంటాయి..

## ఆవకాయతో ఆరోగ్యం...

ఆవకాయ పచ్చడి తింటే ఆరోగ్యం దెబ్బతింటుందని కొన్ని అపోహలు కూడా ఉన్నాయి.. నిజానికి అలాంటి భయం అవసరం లేదు.. రోజూ తగిన మోతాదులో ఊరగాయ తింటే జీర్ణశక్తి పెరుగుతుంది.. మనిషి చలాకీగా, సరదాగా ఉంటాడని వైద్య పరిశోధనలు నిరూపిస్తున్నాయి.. ఆవాలు లేకుండా ఆవకాయ ఉండదు.. ఆవాలు జీర్ణశక్తిని పెంచుతాయి.. వర్షాకాలం, చలికాలంలో వేడిని కలిగించి జలుబు నుంచి రక్షిస్తాయి.. అందుకే ఆవకాయను వర్షాకాలంలో వ్యవసాయ పశువులకు పెడతారు.. ఇది శరీరంలోని నీరసాన్ని పోగొట్టి ఆకలిని పుట్టిస్తుంది.. మెంతులు ఆవకాయలో కలపడంతో శరీరానికి చలువనిస్తాయి.. మెంతులతో మధుమేహ వ్యాధి తగ్గుతుందని వైద్యనిపుణులు చెబుతున్నారు.

## వాట్సాప్ గ్రూపుల్లో పచ్చళ్లు..

చండీగడ్, బెంగళూరు, ముంబాయి, ఢిల్లీతో పాటు అమెరికా, ఆస్ట్రేలియా, దుబాయ్, కెనడ ఇలా తెలుగు వారు ఎక్కడున్నా ఆవకాయ కోసం ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపులను సృష్టించుకున్నారు. ఎన్ని వేల కిలోమీటర్ల దూరంలో ఉన్నా వాట్సాప్ గ్రూపులో చిన్న సందేశంతో ఆర్డర్ ఇస్తున్నారు. తమకు నచ్చిన విధంగా పచ్చడిని తయారు చేయించుకుంటున్నారు. తరువాత తయారీ దారుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తున్నారు. ఇక్కడి నుంచి కొరియర్ ద్వారా ఆయా దేశాలకు, నగరాలకు పచ్చళ్లను ప్రత్యేకంగా పార్సిల్ చేసి పంపిస్తున్నారు.

■ న్యూస్ డెస్క్







## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**నలుగురు అరెస్టు, పరారీలో ఒకరు**

**రూ.3050, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం..**

**బెల్లంపల్లి, మే 26 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి 2-టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంబేద్కర్ రడగాంబాల బస్తీలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేశారు. బెల్లంపల్లి 2-టౌన్ ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రత్యేక సమాచారం మేరకు పేకాట స్థావరంపై సోమవారం దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న మొత్తం ఐదుగురు వ్యక్తులలో నలుగురు అరెస్టు కాగా ఒకరు పరారయ్యారు. పట్టుకున్న నలుగురు వ్యక్తుల నుండి రూ.3050, 02 మొబైల్ ఫోన్‌లు లభించగా వాటిని సీజ్ చేసినట్లు బెల్లంపల్లి 2-టౌన్ ఎస్ఐ మహేందర్ తెలిపారు. పటుబడిన వారిలో అంబేద్కర్ రడగంబాల బస్తీకి చెందిన హుజూర్ పృథ్వీరాజ్, ఆసంపల్లి మహేష్, రడగంబల బస్తీకి చెందిన జాడి అశోక్, మంచిర్యాల రాంనగర్ కు చెందిన మహేష్ ఉండగా శాంతిఖనికి చెందిన భూమయ్య తప్పించుకున్నాడని ఎస్ఐ తెలిపారు. ఆపరేషన్‌లో బెల్లంపల్లి 2-టౌన్ హెడ్ కానిస్టేటబుల్ రవీందర్, కానిస్టేబుల్ శేఖర్, హెూంగార్డు సంపత్ పాల్గొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

**లక్షెట్టిపేటలో...**



**లక్షెట్టిపేట :** పేకాట స్థావరంపై దాడి పోలీసులు దాడి చేశారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం తిమ్మాపూర్ గ్రామంలో సోమవారం పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడి చేసి ముగ్గురిని పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నాట్లు తెలిపారు. ఒకరు పరారీలో ఉన్నట్లు వారి వద్ద నుంచిరూ.1860 నగదు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్ పేర్కొన్నారు.దాడిలో కానిస్టేబుల్ సత్యనారాయణ, ప్రేమ్ కుమార్ పాల్గొన్నట్లు తెలిపారు.

**ఆదిలాబాద్‌లో...**

**ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిదిలోని బెల్లూరి గ్రామం శివారులో పేకాట ఆడుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి ఐదు మొబైల్ ఫోన్‌లు, రూ28,140/- నగదును స్వాధీనం చేసుకుని ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు రూరల్ సీఐ ఫణిధర్ తెలిపారు. పట్టబడ్డ వారిలో నాగేశ్, శ్రీను, ఎన్.రాకేష్ జె.రవితేజ, ఎస్.కే. రిజ్వాన్, ఎస్. ప్రసాంత్, టి. రవీందర్ ఉన్నారు. ఈ ఆపరేషన్‌లో రూరల్ పోలీస్ సిబ్బంది, సిసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



# బాసర వద్ద నదిలో మునిగి ఇద్దరు మృతి

**అందరూ చూస్తుండగానే జల సమాధి - మహారాష్ట్రకు చెందిన బాలుడు - నిజామాబాద్‌కు చెందిన మరోవ్యక్తి**

**ముథోల్, మే 26 (ప్రభాత సమాచారం)**

బాసర గోదావరి నది పుణ్య స్నానానికి వచ్చిన భక్తులలో వేరు వేరు ఘటనలో ఇద్దరు మృతి చెందారు. పుణ్యస్నానాలకు వచ్చిన 11 ఏళ్ల బాలుడు, 40 ఏళ్ల వ్యక్తి మృతి చెందారు. మహారాష్ట్రలోని పర్బని జిల్లా టాక్లి గ్రామానికి చెందిన కుల్దీప్ బాలా సాహెబ్ దేశముఖ్ (11) తన తల్లిదండ్రులు, బంధువులతో కలిసి సోమవారం బాసరకు రైలు మార్గం ద్వారా చేరుకున్నాడు. అమ్మవారి దర్శనం కోసం వచ్చిన ఈ కుటుంబం, పుణ్యస్నానం కోసం గోదావరి తీరానికి వెళ్లింది. ఫిల్టర్ బెడ్ సమీపంలో ఈత కొట్టేందుకు నీటిలోకి దూకిన కుల్దీప్, లోతైన నీటిలో మునిగిపోయాడు. అతనితో ఉన్న మరో బాలుడిని స్థానికులు కాపాడారు. కుల్దీప్‌ను రక్షించలేకపోయారు. కుటుంబ సభ్యులు కేకలు వేసినప్పటికీ ఫలితం లేకపోయింది. బాసర పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కళ్లముందే కొడుకును కోల్పోయిన తల్లిదండ్రుల రోదనలు అక్కడి వారిని కలచివేశాయి. నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన బొల్లమల రాజు (40) తన బంధువులతో కలిసి ఆదివారం ఇంట్లో ఒక కార్యక్రమం పూర్తి చేసుకుని, మరుసటి రోజు సోమవారం బాసరకు వచ్చాడు. కూలీపని చేస్తూ భార్య, పిల్లలను పోషిస్తున్న రాజు, అమ్మవారి దర్శనం తర్వాత గోదావరి నదిలో స్నానం చేయడానికి రెండో ఘాట్ వద్దకు వెళ్లాడు. ఈత రాకపోయినా.. కాళ్లు కడుక్కుంటానని నీటిలోకి దిగాడు. బంధువులు హెచ్చరించినా పట్టించుకోలేదు. ఈ క్రమంలో అందరూ చూస్తుండగానే లోతైన నీటిలో మునిగిపోయాడు. గజ ఈతగాళ్లు గాలింపు చేపట్టినా మృతదేహం లభించలేదు. చివరకు అగ్నిమాపక సిబ్బంది మృతదేహాన్ని బయటకు తీశారు. రాజు భార్య స్వరూప ఫిర్యాదు మేరకు బాసర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇద్దరు మృతదేహాలను భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించి, పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.





## నడిరోడ్డుపై విద్యుత్ స్తంభం.. రోడ్డు ప్రమాదాలకు నిలయం



**తాంసి, మే 26 (ప్రభాత సమాచారం)**

తాంసి మండలంలోని కప్పర్ల గ్రామ శివారులో నడిరోడ్డుపై విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయడంతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు మధ్యలోనే ఏర్పాటు చేసిన స్తంభం కారణంగా రాత్రి సమయంలో ప్రమాదాలు సంభవిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. చీకటిలో స్తంభం స్పష్టంగా కనిపించక పోవడంతో వాహనాలకు ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోయారు. ఇప్పటికే ప్రమాదాలు సంభవించాయని, ఇది ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని, రోడ్డు భద్రత దృష్ట్యా వీలైనంత త్వరగా స్తంభాన్ని పక్కకు తరలించాలని వాహనదారులు కోరుతున్నారు. రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

## విద్యుదాఘాతంతో ఒకరికి తీవ్ర గాయాలు

**బజార్‌హత్నూర్, మే 26 (ప్రభాత సమాచారం)**



బజార్‌హత్నూర్ మండలంలోని చందునాయక్ తండాలో విద్యుదాఘాతంతో ఒకరికి తీవ్రగాయాలు అయ్యాయి. తండాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రంగులు వేయడానికి ఉత్తరప్రదేశ్ మహారాజ్ గంజ్ జిల్లాకు చెందిన కూలీలు వచ్చారు. సోమవారం సోను కూలీ టేబుల్ పైకి ఎక్కి రంగులు వేస్తూండగా విద్యుత్ వైర్లు తగిలి కిందపడ్డాడు. దీంతో అతడి తలకు గాయాలు కావడంతో సహచర కూలీలు హుటాహుటినా బజార్‌హత్నూర్ ప్రాథమిక ఆసుపత్రికి తరలించారు. వైద్య ధికారి డాక్టర్ శిల్ప ప్రాథమిక చికిత్స అందించిమెరుగైన చికిత్స కోసం జిల్లా కేంద్రం లోని రిమ్స్‌కు తరలించారు.

## రోడ్డుప్రమాదంలో యువకుడి మృతి

**ఖానాపూర్, మే 26 (ప్రభాత సమాచారం)**



మండలంలోని గోసంపల్లె గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమా దంలో యువకుడు మృతి చెందాడు. ఎస్సై రాహుల్ గైక్వాడ్ కథనం ప్రకారం.. కడెం మండలం లింగాపూర్‌కు చెందిన నీరేటి రాహుల్ (19) ఆదివారం రాత్రి జగిత్యాల జిల్లా మల్లా పూర్ మండలం ఓబులాపూర్‌కు బైక్‌పై పండుగ నిమి త్తం వెళ్లి తిరిగివస్తున్నాడు. ఖానాపూర్ మండలం గోసంపల్లె పొలి మేరలో చెట్టును ఢీకొని తీవ్ర గాయాలపాలయ్యాడు. ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. బైక్‌పై ఉన్న మరో యువకుడు జక్కుల కార్తీక్ సుం క్షితంగా బయటప డ్డాడు. అతివేగం, అజాగ్రత్తగా వాహనాన్ని నడపడంతో ప్రమాదం చోటు చేసుకుందని ఎస్సై తెలిపారు. మృతుడి తండ్రి ఎల్లయ్య ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

**కాగజ్‌నగర్, మే 26 (ప్రభాత సమాచారం)**



మండలంలోని అంకుశాపూర్ గ్రామానికి చెందిన గౌత్రే విష్ణుతేజ (12) విద్యార్థి చికిత్సపొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందినట్లు రూరల్ సీఐ శ్రీనివాస్ రావు తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో విష్ణుతేజ 7వ తరగతి చదువుతున్నాడు. సెల్ఫోన్ కొనివ్వాలని తల్లిదండ్రులతో గొడవ పెట్టుకుని నెలరోజుల క్రితం పురుగుల మందు తాగాడు. హైదరాబాద్లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా పరిస్థితి విషమిండంతో మృతి చెందాడు. సోమవారం స్థానిక పీహెచ్సీలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసినట్లు రూరల్ సీఐ తెలిపారు.

## పిడుగుపాటుకు గురైన అన్నా చెల్లెళ్లు

**దిలావర్‌పూర్, మే 26 (ప్రభాత సమాచారం)**

ఆడుకుంటున్న అన్న, చెల్లెలు పిడుగుపాటుకు గురైన ఘటన దిలావర్‌పూర్ మండలం గుండంపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు గూడ్ల రాము కుమార్తె ఆకాష్ (7), గూండ్ల లక్ష్మణ్ కుమార్తె జ్యోతి (8) ఆడుకుంటుండగా పిడుగు పడింది. పిడుగుపాటు ధాటికి స్పృహ కోల్పోయిన చిన్నారులను గమనించిన స్థానికులు వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన వారిని నిర్మల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.







## విద్యుత్‌షాక్‌తో రెండు గేదెలు మృతి

**నెన్నెల, మే 26 (ప్రభాత సమాచారం)**

నెన్నెల మండలం నార్వాయిపేట శివారులో విద్యుత్ షాక్‌తో రెండు గేదలు మృతి చెందాయి. సోమవారం రోజువారీగా మేతకు గ్రామ సమీపంలోని పొలాలకు వెళ్లాయి. గాలివానకు గుండ్ల సోమారానికి వెళ్లే 11 కెవి విద్యుత్ తీగలు కిందపడి పోయాయి. అటుగా వెళ్లిన గేదెలు తీగలకు తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి జక్కుల రాజన్నకు చెందిన రెండు గేదలు మృతి చెందాయి.

## ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

**మంచిర్యాల, మే 26 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్‌లో ఇంట్లో జూదం ఆడుతున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ సోమవారం తెలిపారు. ఐదుగురు వ్యక్తుల నుంచి 33,940 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. పేకాట ఆడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## మేకల మందపై చిరుత దాడి

**నర్సాపూర్ (జి), మే 26 (ప్రభాత సమాచారం)**

మండలంలోని రాంపూర్ అనుబంధ దర్యాపూర్ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో మేకల మందపై సోమవారం సాయంత్రం చిరుత పులి దాడి చేసింది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన ఎరుకల శ్రీకాంత్ మేకలను అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లాడు. మేకలు మేస్తుండగా చిరుత ఒక్కసారిగా మందపై దాడిచేసింది. ఈ ఘటనలో ఓ మేక మేక గాయపడింది. ఈమేకు బాధితుడు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాడు. అటవీ ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తున్నందున పశువులు, మేకల కాపరులు అప్రమత్తంగా ఉండాలని అటవీ అధికారులు సూచించారు.





# ప్రభుత్వాన్ని బద్నాం చేసే కుట్ర

**ప్రభుత్వాన్ని బద్నాం చేసే కుట్ర - అటవీ అధికారులు తమ ప్రవర్తన మార్చుకోవాలి - ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఉట్నూర్, మే 26 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం చేపడుతున్న అభివృద్ధిని అడ్డుకోవడమే కాకుండా పోడు భూముల సాగును అడ్డుకొని రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్న ఫారెస్ట్ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో కవ్వాల్ టైగర్ జోన్ ఉన్న నేపథ్యంలో గిరిజన గ్రామాల్లో మౌలిక వసతులు కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేపడుతుందని వాటిని అడ్డుకొంటున్న అటవీ అధికారులు ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. గిరిజనులు, గిరిజనేతరులు సాగు చేస్తున్న పోడు భూముల్లో సాగును అడ్డుకోవడంతో పాటుగా వారిని కవ్వాల్ టైగర్ జోన్ ఎఫ్డీపీటీ శాంతరాం, ఉట్నూర్ ఎఫ్డీఓ రేవంత్ చంద్ర, సిబ్బందితో కలసి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎన్నో ఏళ్లుగా అడవిని నమ్ముకొని జీవనం సాగించే గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములు, గిరిజనేతరులు సాగు చేస్తున్న పోడు భూములలో మొక్కల నాటేందుకు బలవంతంగా భూములను లాక్కొని బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. ఇటీవల హైదరాబాద్ లో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సీతక్క, అటవీ శాఖ మంత్రి సురేఖ, పీసీసీఎఫ్, ఎమ్మెల్యేలు, ఫారెస్ట్ ఆఫీసర్లు సమావేశంలో అభివృద్ధి, పోడు భూముల సాగుపై సహకరించాలని, ఇతర సమస్యలపై వివరించినప్పటికీ, సదరు అధికారులు విని విననట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో లేని అడ్డంకులు ఇప్పుడు ఎందుకు సృష్టిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారులు ప్రభుత్వ పనులు అడ్డుకోవడమే కాకుండా, ప్రభుత్వాన్ని బద్నాం చేసే కుట్ర చేస్తున్నారని వీరిపై వెంటనే లీగల్ యాక్షన్ తీసుకొని, సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే అధికారులు ప్రవర్తన మార్చుకోవాలని, ఆదివాసీలపై, గిరిజనేతరులపై దౌర్జన్యాలకు పాల్పడితే, తిరుగుబాటు చేస్తే మాది బాధ్యత కాదని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిధిలో కవ్వాల్ టైగర్ జోన్‌లో ఉన్న ఫారెస్ట్ చెక్ పోస్ట్‌లను ఎత్తివేసి, ఆదివారం అడవి పంది దాడిలో మృతి చెందిన కొడప లక్ష్మణ్ కుటుంబాన్ని ఫారెస్ట్ అధికారులు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ అధ్యక్షుడు ఖయ్యూం, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య, మాజీ సర్పంచ్ లు మర్సుకోల తిరుపతి, జగదీశ్ జాదవ్, నాయకులు ఎక్బాల్ తదితరులు ఉన్నారు.

# ముగిసిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలు

**జిల్లాకు 15 మెడల్స్**
**జాతీయస్థాయికి ఇద్దరు ఎంపిక**



**మంచిర్యాల, మే 26 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని ఎఫ్సీఏ ఫంక్షన్ హాల్లో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి టైసన్ బాక్సింగ్ పోటీలు సోమవారంతో ముగిశాయి. 260 మంది క్రీడాకారులు పాల్గొనగా, ఆద్యంతం ఆకట్టుకునేలా క్రీడాకారులు అత్యుత్తమ ప్రదర్శనతో అలరించారు. జిల్లా కేంద్రంలో కోచ్ రాజేశ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖేలో ఇండియా బాక్సింగ్ శిక్షణ కేంద్రం నుంచి 19 మంది పోటీల్లో పాల్గొనగా 9 గోల్డ్, 2 సిల్వర్, 4 బ్రాంజ్ మెడల్స్‌లో మొత్తం 15 మెడల్స్‌ను సాధించారు. గోల్డ్ మెడల్స్‌ను సాధించిన వారిలో ఏ.రక్షిత్, జి.రిశ్వంత్, ఉబేద్, క్రితి అగర్వాల్, బి.రుత్విక్ కుమార్, సంస్కృతి, సీహెచ్.హాసిని, బి.అనుదీప్, ఎస్.షణ్ముఖ్ తేజ ఉన్నారు. సిల్వర్ మెడల్ సాధించిన వారిలో కార్తీక్, శ్రీనాథ్, బ్రాంజ్ మెడల్ సాధించిన వారిలో అశ్వత్, పురబ్ బిశ్వాస్, అనురాగ్, సీహెచ్. జగదీశ్వర్ ఉన్నారు. వీరిని జిల్లా యువజనుల క్రీడల శాఖ అధికారి కీర్తి రాజీ వీరు అభినందించారు. జాతీయ స్థాయిలో 3న గోవాలో జరిగే జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు క్రితి అగర్వాల్, ఉబేద్ ఎంపికైనట్లు కోచ్ రాజేశ్ తెలిపారు.



## లక్ష్మి ఇల్లు తొందరగా కట్టుకో..

# గృహప్రవేశానికి వస్తాను

**కుభీర్ మండలం అంతర్నీ గ్రామానికి చెందిన జాదవ్ లక్ష్మితో వీడియో కాన్ఫరెన్సులో మంత్రి పొంగులేటి**

**కుభీర్, మే 26 (ప్రభాత సమాచారం)**
కుభీర్ మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అంతర్నీ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన జాదవ్ లక్ష్మితో ఆయన మాట్లాడారు.. లక్ష్మి ఎలా ఉన్నావు.. మంచిగా ఉన్నాను సార్.. మీ ఇల్లు నిర్మాణం ఎంతవరకు వచ్చింది..? అధికారులు అకౌంట్‌లో డబ్బులు వేశారా..? అని అడిగారు వేశారు సార్.. ఇల్లు తొందరగా నిర్మించుకో వీలు చూసుకుని గృహ ప్రవేశానికి వస్తాను అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆప్యాయతతో మాట్లాడడంతో రండి సర్ దావత్ ఇస్తాను.. అని లక్ష్మి సమాధానమిచ్చింది. మంత్రి ఇంటికి వస్తాను అనడంతో లక్ష్మి ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి.. గుడిసెలో ఉండేటోళ్ళం సార్ మీ దయతో ఇండ్ల నిర్మాణం జరుగుతోంది సార్ మీకు సీఎం రేవంత్ రెడ్డి సర్‌కు ఎప్పుడు మా కుటుంబం రుణపడి ఉంటుంది సార్ అని సంతోషంగా మాట్లాడింది.. అనంతరం ఎంపీడీవో సాగర్ రెడ్డితో మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఇప్పటి వరకు ఎన్ని ఇండ్లు నిర్మించారని, వీటికి సంబంధించిన బిల్లులను లబ్ధిదారుల అకౌంట్‌లో జమ చేయాలని సూచించారు. ప్రతిరోజు ఇండ్ల నిర్మాణాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆయన ఆదేశించారు.

## మంచిర్యాలలో 12 మంది

# నాయబ్ తహసీల్దార్‌ల బదిలీ

**మంచిర్యాల, మే 26 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లాలో 12 మంది నాయబ్ తహసీల్దార్లను బదిలీ చేస్తూ కలెక్టర్ దీపక్ కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. సంతోష్ పెద్దపల్లి నుంచి మందమర్రికి, బైరెడ్డి స్వప్న పెద్దపల్లి నుండి బెల్లంపల్లి ఆర్డీవో కార్యాలయం, వరలక్ష్మి మంచిర్యాల నుంచి మంచిర్యాల (ఎపిక్) కు, వివి ఆర్‌కేడి ప్రసాద్ తాండూర్ నుంచి మంచిర్యాలకు, సాయి కృష్ణ డిసిఎస్‌ఓ మంచిర్యాల నుంచి వేమనపల్లికి, పోచయ్య వేమనపల్లి నుంచి కన్నెపల్లికి, అతిష్ లక్షెట్టిపేట నుంచి హాజీపూర్‌కు, సంతోష్ డీఎంసిఎస్ టిజిఎస్సి ఎస్ఎల్ మంచిర్యాల నుంచి జైపూర్ కు, కల్పన బెల్లంపల్లి నుంచి తాండూర్‌కు, మాధవి జైపూర్ నుంచి డిఎం సివిల్ సప్లై టిజి ఎస్సీ ఎస్ఎల్ మంచిర్యాలకు, శ్రావణి మంచిర్యాల (ఎపిక్) నుండి లక్షెట్టిపేటకు, హమీద్ బెల్లంపల్లి (ఎపిక్) నుంచి బెల్లంపల్లికి బదిలీ అయ్యారు.

# అటవీ అధికారులపై అట్రాసిటీ కేసు నమోదు చేయండి

**పోలీసు అధికారులను ఆదేశించిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, మే 26 (ప్రభాత సమాచారం)**
వేమనపల్లి మండలం చామనపల్లికి చెందిన ఎస్సీ, ఎస్టీ రైతులపై అక్రమ కేసులు పెట్టిన అటవీ అధికారులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ పోలీస్ ఉన్నతాధికారులకు ఆదేశించారు. బాధితులు ప్రజావాణిలో సోమవారం కలెక్టర్‌ను కలిసి అటవీ అధికారులు అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారని ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్ 65,67లోని భూములు ఏళ్ల తరబడి సాగుచేసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం 1997లో సర్వే చేసి ఫైనల్ పట్టా జారీ చేసిందని, తెలంగాణ ప్రభుత్వం కొత్త పట్టా పాసుపుస్తకాలు జారీ చేసిందని వివరించారు. ఈ భూముల్లో బోరుబావులు తవ్వ కోవడం, విద్యుత్ కూడా వచ్చిందని మోటర్లు కూడా బిగించుకోవడం జరిగిందని తెలిపారు. అటవీ శాఖ అధికారులు ఈ భూముల్లో సాగు చేయద్దని 9 మంది రైతులపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కలెక్టర్, తహసీల్దార్‌కు, అటవీ అధికారులకు విన్నవించామన్నారు. అయినా అటవీశాఖ అధికారులు దాడులు ఆగడం లేదని వాపోయారు. పట్టాపాస్ పుస్తకాలు చేతపట్టుకుని న్యాయం చేయాలని కలెక్టర్ను వేడుకున్నారు. స్పందించి కలెక్టర్ పోలీసు అధికారులకు ఫోన్ చేసి అటవీ అధికారులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆదేశించారు.



విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY